/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
బుధవారం
09-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 215
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, బుధవారం, తిథి : నవమి ఉ.03.52 వరకు, నక్షత్రం: కృత్తిక, తె :01.32 వరకు, వర్జ్యం: సా.07.30-09.12 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.56-12.47 వరకు, రాహుకాలం: మ.12.21-01.56 వరకు



## పాత ఇంటికే రాహుల్..

రాహుల్‌కు మళ్లీ బంగ్లా కేటాయింపు

లోక్‌సభ ఆదేశాలతో నిర్ణయం 2



# బాధితులను ఆదుకుంటాం

పంట నష్టం జరిగితే అదే సీజన్‌లో పరిహారం

కోనసీమ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం జగన్ పర్యటన

తక్కువ డ్యామేజీ జరిగినా రూ.10 వేలు ఇవ్వాల్సిందే

ప్రతి గ్రామంలో విలేజీ క్లినిక్‌లతో ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు

వరద బాధితులను పరామర్శించిన సీఎం జగన్

*గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడా గమనించండి*

కలెక్టర్ ఎక్కడా పని చేయలేదు అనే మాట వినపడకూడదు

పేదలకు సహాయం అందించే విషయంలో వెనుకడుగు వేయకండి

పంట నష్టంపై వెంటనే అంచనాలు రూపొందించాలి

పేరు, విస్తీర్ణం, పంట నష్టం వివరాలు ఆర్బీకేల్లో పొందుపరుస్తాం

ఎవరి పేరు అయినా మిస్ అయితే ఆర్బీకేల్లో ఫిర్యాదు చేయండి

వివరాలు.. 2లో



నేడు వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా..



## ఆర్బీఐ ఎంపీసీ భేటీ ప్రారంభం..

ఈ సారీ వడ్డీ రేట్లు యథాతథం..?

ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల ఎంపీసీ కమిటీ

మూడు రోజుల పాటు సమీక్ష నిర్వహించనుంది

**న్యూఢిల్లీ, ఆగస్టు 8 :** కీలక వడ్డీ రేట్లను మరోసారి యథాతథంగా ఉంచనున్నారనే అంచనాల నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మానిటరీ పాలసీ కమిటీ భేటీ ప్రారంభమైంది. ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల ఎంపీసీ కమిటీ మూడు ..మిగతా 2లో



## ఝార్ఖండ్ సీఎంకు ఈడీ నోటీసులు

**రాంచీ, ఆగస్టు 8 :** ఝార్ఖండ్ ముఖ్యమంత్రి, జేఎంఎం నేత హేమంత్ సోరెన్‌కు ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఆగస్టు 14న రాంచీలో విచారణకు రావాలని, మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద వాంగ్మూలాన్ని రికార్డు చేయనున్నట్టు తెలిపారు. అయితే, ఏ కేసులో ఆయన్ను విచారణకు పిలిచారనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. రాష్ట్రంలో అక్రమ మైనింగ్ వ్యవహారంతో సంబంధం ఉందన్న ఆరోపణలపై జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌ను గతంలో ఈడీ విచారించిన విషయం తెలిసిందే.



## పురుగులున్న చీకటి గదిలో..

నన్నో ఉగ్రవాదిగా చూస్తున్నారు!

ఎవరినీ కలిసేందుకు అనుమతించడం లేదు

నా మిగతా జీవితం మొత్తం జైల్లోనే ఉండేందుకు సిద్ధం : ఇమ్రాన్ ఖాన్

**ఇస్లామాబాద్, ఆగస్టు 8 :** తోషాఖానా కేసులో అరెస్టైన పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్‌ను అక్కడి అటక్ జైలుకు తరలించిన విషయం తెలిసిందే. అయితే, ఆయనకు జైల్లో ప్రత్యేకంగా ఎటువంటి సదుపాయాలు కల్పించలేదని తెలుస్తోంది. చిన్న చీకటి గదిలో ఇమ్రాన్ను ఉంచారని.. ..మిగతా 2లో

### మంచిమాట

లోకంలో అన్నిటికన్నా సులువైన పని నమ్మకాన్ని కోల్పోవడం
అన్నిటికన్నా కష్టమైన పని నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి
అన్నిటికన్నా కఠినమైన పని నమ్మకాన్ని కాపాడుకోవడం

శుభోదయం



## విపక్షాల విశ్వాసానికి ఇది పరీక్ష

అవిశ్వాస తీర్మానంపై మోడీ ఎద్దేవా

బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో దిశానిర్దేశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 8 :** లోక్‌సభలో ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం ఇండియాలోని పార్టీలకు విశ్వాస పరీక్షేనని ప్రధాని మోడీ ఎద్దేవా చేశారు. 2024 జనరల్ ఎలక్షన్‌ల కంటే ముందే సెమీఫైనల్ చూడాలని ప్రతిపక్షాల కూటమి కోరుకుందని అభిప్రాయపడ్డారు. ఆ సెమిఫైనల్ రిజల్ట్ ఎలా ఉందో అందరూ చూశారని అన్నారు. మంగళవారం ఉదయం బీజేపీ పార్లమెంట్ పార్టీ సమావేశంలో పాల్గొన్న ప్రధానమంత్రి మోదీ ఎంపీలకు దిశానిర్దేశంచేశారు. లోక్‌సభలో అవిశ్వాస తీర్మానం చర్చకు రానున్న సందర్భంగా బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కీలక కామెంట్స్ చేశారు. ఈ భేటీకి బీజేపీ జాతీయ అధ్యక్షుడు, ఆ పార్టీ ఎంపీ జేపీ నడ్డా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఢిల్లీ సర్వీసెస్ బిల్లు, అవిశ్వాస తీర్మానంపై జరిగిన మాటల యద్ధం, జరుగుతున్న పరిణామాలను ఉదహరిస్తూ ..మిగతా 2లో

## జగన్ పాలనలో ఇంకెన్ని సిత్రాలు చూడాలో..

నిర్వహణ లేక గేట్లు శిథిలావస్థకు చేరి నీరందక రైతులు ఇబ్బందులు

అధికారంలోకి వచ్చాక సాగర్ కాల్వలను ఆధునికీకరిస్తాం

జూలకల్లులో సాగర్ కుడి కాల్వ వద్ద నారా లోకేశ్ సెల్ఫీ ఛాలెంజ్



**గురజాల, ఆగస్టు 8 (మనం న్యూస్):** జగన్‌కు దోపిడీపై ఉన్న శ్రద్ధ.. రైతుల సమస్యలపై ఉండడని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గంలో జూలకల్లు శివారు క్యాంప్ సైట్ నుంచి యువగళం పాదయాత్ర ప్రారంభమైంది. ఈ సందర్భంగా జూలకల్లు గ్రామస్థులను లోకేశ్ కలిసి మాట్లాడారు. ప్రాజెక్టుల గేట్లకు గ్రీజ్ కూడా పెట్టలేని దిక్కుమాలిన ప్రభుత్వమిదని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక సాగర్ కాల్వలను ఆధునికీకరిస్తాం.. చివరి భూములకు నీరందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

జూలకల్లులో సాగర్ కుడి కాల్వ వద్ద నారా లోకేశ్ సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. నిర్వహణ లేక గేట్లు శిథిలావస్థకు చేరి.. నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక అన్నమయ్య, ..మిగతా 2లో



## ప్రాజెక్టును పూర్తి చేసేది సీఎం జగన్ మాత్రమే

పోలవరానికి శనిలా చంద్రబాబు

డయాఫ్రామ్ వాల్ నిర్మాణంలో తప్పిదం

పోలవరంలో నాడు-నేడు..

ఫొటో గ్యాలరీ ద్వారా మంత్రి అంబటి వివరణ

పోలవరంపై మీడియా సమావేశంలో అంబటి రాంబాబు

2

## పేలిన పెట్రోల్ బంక్..



ఎగసిపడిన మంటలు

పేలుడు ధాటికి భారీ శబ్దం రావడంతో భయబ్రాంత్రులకు గురైన ప్రజలు

**తూర్పుగోదావరి, ఆగస్టు 8 (మనం న్యూస్):** బిక్కవోలు మండలం తొస్సిపూడి గ్రామంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ పేలింది. పేలుడు ధాటికి భారీ శబ్దం రావడంతో ప్రజలు భయబ్రాంత్రులకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే.. తొస్సిపూడి గ్రామంలోని ఇండియన్ బంక్ ప్రక్కన ఉన్న షెడ్డులో బాణాసంచా నిల్వ ఉంచారు. అనుకోకుండా బాణాసంచా పేలుడు సంభవించడంతో ఆ పక్కనే ఉన్న పెట్రోల్ బంక్ కూడా బ్లాస్టయింది. ఉదయం పూట ఈ ప్రమాదం జరగడంతో పెద్దగా జనసంచారం లేకపోవడంతో అదృష్టవశాత్తు ప్రాణ నష్టం తప్పింది. అయితే ఈ ఘటనలో బంక్ ప్రక్కన వున్న గాయత్రి రైస్ మిల్ స్వల్పంగా ధ్వంసమైంది. బంక్ పేలుడుతో భూకంపం వచ్చినట్లు శబ్దాలు వినిపించాయని చుట్టుపక్కల మూడు గ్రామాల్లోని ప్రజలు చెబుతున్నారు.

## అమరావతి ఒక కన్ను పోలవరం ఒక కన్ను

చంద్రబాబు ఒక ప్రణాళిక ప్రకారం రాష్ట్రంలో అస్థిరత సృష్టించాలని కుట్రలు పన్నుతున్నాడు

ఇకపై ఆదాయం ఆధారంగా ఆలయాలకు హోదా

ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



**అమరావతి, ఆగస్టు 8 (మనం న్యూస్):** టీడీపీ అధినేత చంద్రబాబు సోమవారం పోలవరంలో పర్యటించి పోలవరం ప్రాజెక్టు సందర్శించారు. అయితే.. ఈ సందర్భంగా చంద్రబాబు వైసీపీ ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలకు వైసీపీ నేతలు భగ్గుమంటున్నారు. దీంతో చంద్రబాబు వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ స్పందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ.. పోలవరం వచ్చి చంద్రబాబు నోటికి వచ్చినట్లు అబద్ధాలు మాట్లాడారని మండిపడ్డారు. అమరావతి ఒక కన్ను, పోలవరం ఒక కన్ను అని అన్నాడని, ఈ రెండు ప్రాజెక్టులపై ఎంత కొట్టేద్దాం అనుకున్నాడో అందుకే అంత బాధపడుతున్నారంటూ ఆయన విమర్శలు గుప్పించారు. చంద్రబాబు నారాసుడు.. గూండాలు, రౌడీలను చంద్రబాబు ..మిగతా 2లో



## సినిమాల్లోకి రాజకీయాలను లాగొద్దు

మీరు గిల్లితే ఎదుటి వారూ గిల్లుతారు

చిరంజీవి వ్యాఖ్యలపై పేర్ని నాని

ముందు తమ్ముడికి సలహా ఇస్తే బాగుండేది

మంత్రి అమర్‌నాథ్

హైదరాబాద్ ఫిలింనగర్ నుంచి ఆంధ్రప్రదేశ్ సచివాలయానికి ఎంత దూరమో.. ఇక్కడి నుంచి అక్కడికీ అంతే దూరం

వివరాలు.. 2లో

## పురుగులున్న చీకటి గదిలో..

(మొదటిపేజీ తరువాయి)

అందులోనూ చీమలు, ఈగలు ఉన్నట్లు సమాచారం. బాత్రూమ్ కూడా అందులోనే ఉందని.. ఎవరినీ కలిసేందుకు అవకాశం ఇవ్వడం లేదని ఇమ్రాన్ వర్గీయులు ఆరోపించారు. అయితే, లోపల ఇలా ఉన్నా.. జైలు బయట మాత్రం భారీ భద్రత కల్పించడం గమనార్హం. 'ఓ చిన్న చీకటి గదిలో ఉంచారు. టీవీ, వార్తాపత్రిక కూడా లేదు. అందులోనే వాష్రూమ్ ఉంది. ఈగలు, చీమల బెడద ఎక్కువగా ఉంది. నన్నో ఉగ్రవాదిగా చూస్తున్నారు! ఎవరినీ కలిసేందుకు అనుమతించడం లేదు. అయినప్పటికీ.. నా మిగతా జీవితం మొత్తం జైల్లోనే ఉండేందుకు సిద్ధం' అని ఇమ్రాన్ ఖాన్ చెప్పినట్లు ఆయన తరపున న్యాయవాది వెల్లడించారు. పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్సులో ఉన్న అటక్ జైల్లో శిక్ష అనుభవిస్తోన్న ఇమ్రాన్ ఖాన్ను ఆయన తరపు న్యాయవాది నయీమ్ హైదర్ పంతోజీ కలిశారు. కోర్టు తీర్పును సవాలు చేసేందుకు అవసరమైన పత్రాలపై సంతకాలు చేయించుకునేందుకు వెళ్లిన ఆయన.. ఇమ్రాన్ దాదాపు గంటన్నర పాటు మాట్లాడారు. ఆ సందర్భంగా జైల్లో కల్పిస్తోన్న సదుపాయాలు దారుణంగా ఉన్నాయని ఇమ్రాన్ చెప్పినట్లు మీడియాతో వెల్లడించారు. అరెస్టు చేసే సమయంలోనూ పోలీసులు వారెంటు చూపించలేదని, తన భార్య గది తలుపులను పగలగొట్టేందుకు ప్రయత్నించారని ఇమ్రాన్ ఆరోపించినట్లు చెప్పారు. మరోవైపు అటక్ జైల్లో ఉన్న తమ అధినేత ఇమ్రాన్ఖాన్ను అదియాలా జైలుకు మార్చాలని.. ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరుతూ పాకిస్థాన్ తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్ పార్టీ సభ్యులు ఇస్లామాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సంపన్న కుటుంబంలో జన్మించిన ఆయన.. ఉన్నత చదువు, సామాజిక, రాజకీయ హోదాతో మెరుగైన జీవన విధానానికి అలవాటు పడ్డారన్నారు. పాక్ జాతీయ క్రికెట్ జట్టుకూ కెప్టెన్‌గా వ్యవహరించిన ఆయన.. ప్రత్యేక సదుపాయాలకు అర్హుడని పిటిషన్‌లో పేర్కొన్నారు. మరోవైపు నేడు (ఆగస్టు 9) పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీని రద్దుచేసేందుకు ప్రధాని షెహబాజ్ షరీఫ్ సిద్ధమైన విషయం తెలిసిందే.

## విపక్షాల విశ్వాసానికి ఇది పరీక్ష

(మొదటిపేజీ తరువాయి)

మోదీ ఈ కామెంట్స్ చేశారు. ఈ భేటీలో విపక్ష కూటమిపై ప్రధానమంత్రి మోదీ తీవ్ర విమర్శలు చేశారు. వాళ్లంతా ఒకరిపై ఒకరు అపనమ్మకంతో ఉన్నారని ఇదే వాళ్ల పతనానికి దారి తీస్తుందని జోస్యం చెప్పారు . అవిశ్వాస తీర్మానం సందర్భంగా మాట్లాడే వారి జాబితాను గుర్తు చేస్తూ వారంతా ఆఖరి బాల్‌కు సిక్స్ కొట్టాలను కుంటున్నారని ఎద్దేవా చేశారు. కూటమిలోని పార్టీలకు పరీక్ష పెట్టుకునేందుకే ఈ అవిశ్వాస తీర్మానాన్ని తెరపైకి తీసుకొచ్చారని మోదీ ఎద్దేవా చేశారు. ఎవరి కూటమిలో ఉన్నారో ఎవరు లేరో ఈ అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ సందర్భంగా తేల్చుకుంటారని విమర్శించారు. 2018లోనే వారిపై అవిశ్వాసం ప్రకటించామన్నారు మోదీ. కూటమిని మోదీ 'ఘమండియా' అని మరోసారి పిలిచారు. హిందీలో ఘమండియా అంటే అహంకారం అని అర్థం. ఆ కూటమిలోని కొందరు నేతలు చాలా అహంకారంతో ఉన్నారని, వాళ్లంతా బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. నియంత్రుత్వ పోకడలను ప్రోత్సహిస్తూ ఇండియా కూటమిలో ఉన్న వాళ్లు ఇప్పుడు సామాజిక న్యాయం కోసం మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా ఏకైనా విపక్షాలు ఇండియాగా ఏర్పడ్డాయి. అప్పటి నుంచి ఆ కూటమిపై మోదీ ఎదురు దాడి చేస్తూనే ఉన్నారు. యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్‌ను కొత్తగా బ్రాండింగ్ చేయడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపణలు చేస్తున్నారు. దేశాభివృద్ధికి ప్రతిపక్ష కూటమి 'అడ్డంకి'గా మారిందని ఇండియా అనేది అవినీతి, వారసత్వ రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. ఇండియానుంచి కుటుంబ పాలనకు, అవినీతికి, అవకాశవాద రాజకీయాలకు ముక్తి లభించాలన్నారు. నిన్న రాజ్యసభలో ప్రతిపక్ష పార్టీల కూటమికి సెమీఫైనల్స్ అని.. సెమీస్‌లోనే ఇండియా కూటమి ఓడిపోయిందన్నారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత ఇండియా కూటమి పక్షాలకు లేదని మోదీ అన్నారు. సామాజిక న్యాయానికి ఇండియా కూటమి పార్టీల వల్లే నష్టం జరిగిందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు జరిగిన సెమీ ఫైనల్స్‌లో ఇండియా కూటమి పరాజయం పాలైందని మోదీ అన్నారు. 2024 ఓటింగ్‌కు ముందు సెమ్మీనైల్ అని కొందరు అహంకారంతో అన్నారన్నారు. సెమీఫైనల్‌లో విజయం సాధించినందుకు ఎన్డీఏ ఎంపీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆగస్ట్ 9 నుంచి బీజేపీ మరో క్విట్ ఇండియా నినాదం ప్రారంభమవుతుందన్నారు. ఆగస్టు 14న విభజన దినాన్ని జరుపుకుందామని మోదీ అన్నారు. స్వాతంత్య్ర అమృత్ మహోత్సవ్ కార్యక్రమం పూర్తికాగానే ప్రతి గ్రామం నుంచి అమృత కలశ యాత్ర ప్రారంభమవుతుందన్నారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే ప్రణాళిక ఇందులో ఉందన్నారు. ప్రతి ఇంటిని సందర్శించి, ఆ ఇంటి పెద్దకు ఈ ప్రణాళికను ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామంలో 75 మొక్కలు నాటాలన్నారు. ఆ తర్వాత ఈ కార్యక్రమం తహసిల్, జిల్లా, రాష్ట్ర స్థాయిని దాటుకుని ఢిల్లీకి చేరుకుంటుందని మోదీ అన్నారు.

## అమరావతి ఒక కన్ను
## పోలవరం ఒక కన్ను

(మొదటిపేజీ తరువాయి)

ప్రోత్సాహిస్తున్నాడంటూ ఆయన ఆరోపించారు. ఒక ప్రణాళిక ప్రకారం రాష్ట్రంలో అస్థిరత సృష్టించాలని కుట్రలు పన్నుతున్నాడని కొట్టు సత్యనారాయణ ధ్వజమెత్తారు. మా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందిస్తుంటే ప్రతిపక్ష పార్టీల వాళ్లే ఆశ్చర్యపోతున్నారని, రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల ఆలోచన చేసింది వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన అన్నారు. నారాసుడు రాజకీయాల్లో ఉన్నంత వరకు రాష్ట్రంలో ఇలా అంశాతి సృష్టిస్తూనే ఉంటాడని ఆయన అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు నారాసుడిని అంతం చేస్తారని ఆయన వ్యాఖ్యానించారు.

**ఇకపై ఆదాయం ఆధారంగా ఆలయాలకు హోదా**

ఆంధ్రప్రదేశ్‌లో ఇకపై ఆదాయం ఆధారంగా ఆలయాల హోదా ఉంటుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. రాష్ట్రంలోని ఆలయాలు అన్నింటినీ ఆన్‌లైన్ చేసి ఆడిటింగ్ చేస్తున్నట్లు చెప్పారు. మీడియాతో మాట్లాడిన మంత్రి.. ప్రతీ దేవాలయంలో వసతికి సంబందించిన అంశాలన్నీ పరిష్కారం అయ్యాయన్నారు. అన్నవరంలో వసతికి ఎక్కువ డిమాండ్ ఏర్పడిందని.. దళారుల కారణంగా ఇబ్బందులు తలెత్తాయని వెల్లడించారు. డూప్లికేట్ వసతి బుకింగ్‌లు తగ్గించేందుకే కనీసం నెలరోజుల వ్యవధిని పెట్టాల్సి వచ్చిందని వెల్లడించారు. బయోమెట్రిక్ ద్వారా వసతితో పాటు ఇతర సౌకర్యాలను దేవాలయాల్లో కల్పిస్తున్నామన్నారు. దేవాలయ ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు సెక్షన్ 83 సవరణ వీలు కల్పించిందని.. తద్వారా దేవాలయ భూములను కాపాడుకునేందుకు అవకాశం కలిగిందని మంత్రి తెలిపారు.

## నేడు వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా..

- బటన్ నొక్కి జమ చేయనున్న సీఎం జగన్

గుంటూరు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుపేద ఆడపిల్లల పెళ్లిళ్లకు తనవంతు సహాయంగా కానుక అందజేస్తున్న వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకాల ఆర్థిక సాయాన్ని నేడు ఇవ్వనున్నారు. ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో వివాహం చేసుకున్న జంటలకు ఆర్థిక సాయం అందజేయనున్నారు. దీంతో.. 18, 883 మంది జంటలకు లబ్ధి చేకూరనుంది. ఈ పథకాల కింద 141.6 కోట్ల రూపాయలను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్. నేడు ఉదయం 11 గంటలకు తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ గా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు 'వైఎస్సార్ కళ్యాణమస్తు ద్వారా, అలాగే.. ముస్లిం మైనార్టీ వర్గాల ఆడపిల్లలకు 'వైఎస్సార్ షాదీ తోఫా' ద్వారా ఆర్థిక సాయం అందిస్తోంది జగనన్న ప్రభుత్వం. కులాంతర వివాహం చేసుకున్న వారికి రూ లక్షా 20 వేలు కానుకగా ఇస్తారు. దివ్యాంగులకు ఈ పథకం కింద రూ లక్షా యాభై వేల రూపాయలు ఇవ్వనున్నారు. అర్హతలు, దరఖాస్తు విధానాలు క్రింది విధంగా ఉంటాయి.

# బాధితులను ఆదుకుంటాం

కోనసీమ జిల్లా, ఆగస్టు 8 (మనం న్యూస్): ఈ సీజన్లో పంట నష్టం జరిగితే అదే సీజన్లో పరిహారం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మనది అని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండు రోజుల పర్యటనలో భాగంగా సీఎం వైయస్ జగన్ కోనసీమ జిల్లాలో పర్యటిస్తున్నారు. గురజపులంక, కూనలంక గ్రామాల్లో వరద బాధితులను సీఎం వైయస్ జగన్ పరామర్శించారు. ఈ సందర్భంగా సీఎం వైయస్ జగన్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్న తేడా గమనించాలని కోరారు. గతంలో పేపర్లో ఫొటోలు వస్తే చాలు అనుకునేవారు.. కానీ ఇప్పుడు ఇలా కాదు, వారం రోజులు జిల్లా కలెక్టర్లకు సమయం ఇచ్చాం. వరద బాధితులందరికీ సాయం అందించాలని ఆదేశించాం. నేనే స్వయంగా వచ్చి వరద బాధితులను కలుస్తా అని చెప్పా. రెండు రోజులుగా వరద బాధితులతో మాట్లాడుతున్నానని సీఎం పేర్కొన్నారు. పేదలకు సహాయం అందించే విషయంలో వెనుకడుగు వేయకండని కలెక్టర్లను ఆదేశించాను. తక్కువ డ్యామేజీ జరిగినా రూ.10 వేలు ఇవ్వాల్సిందేనని చెప్పాను. ప్రతి గ్రామంలో విలేజీ క్లినిక్తో ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్నామని సీఎం వైయస్ జగన్ చెప్పారు. పంట నష్టంపై వెంటనే అంచనాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పేరు, విస్తీర్ణం, పంట నష్టం వివరాలు ఆర్బీకేల్లో పొందుపరుస్తామన్నారు. ఎవరి పేరు అయినా మిస్ అయితే ఆర్బీకేల్లో ఫిర్యాదు చేయండని సూచించారు.

**రూ.150 కోట్లతో లంక గ్రామాల్లో రివెట్‌మెంట్ వాల్ నిర్మాణం**

లంక గ్రామాల్లో వరద ముప్పు నుంచి రక్షించేందుకు రూ.150 కోట్లతో రివెట్మెంట్ వాల్ నిర్మాణం చేపడుతున్నట్లు సీఎం వైయస్ జగన్ చెప్పారు. వెంటనే ప్రతిపాదనలు రూపొందించాలని ఇంజినీర్లను సీఎం వైయస్ జగన్ ఆదేశించారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి మధ్య మార్పును గమనించండి. ఈ నాలుగేళ్లలో ఇటువంటి ఏ ఘటన జరిగినా కూడా కలెక్టర్కు ఆదేశాలు ఇచ్చి వారి చేతుల్లో డబ్బులు పెట్టాను. గతంలో లేని గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థను గ్రామ స్థాయిలోకి తీసుకువచ్చాను. కలెక్టర్లకు, అధికారులకు సమయం ఇచ్చి ప్రతి గ్రామంలో యాక్టివేట్ చేశాను. నష్టపోయిన ఏ ఒక్కరూ కూడా మిగిలిపోకూడదు. నాకు సహాయం అందలేదన్న మాట రాకూడదు. నేనే వస్తాను.. గ్రామాల్లో ఏ ఒక్కరూ కూడా మా కలెక్టర్ సరిగ్గా పని చేయకూడదన్న మాట వినపడకూడదని చెప్పాను. ఇప్పుడు ఏ గ్రామానికి వెళ్లినా మాకు సహాయం అందింది, నిత్యావసరాలు అందించారని అధికారులు బాగా పని చేస్తున్నారని చెబుతున్నారని సీఎం వైయస్ జగన్ చెప్పారు.

# సినిమాల్లోకి రాజకీయాలను లాగొద్దు

అమరావతి, ఆగస్టు 8 (మనం న్యూస్): 'వాల్తేరు వీరయ్య' 200 రోజుల వేడుకలో చిరంజీవి చేసిన వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్‌లో దుమారం రేపుతున్నాయి. ఉదయం నుంచి మంత్రులు, వైసీపీ నాయకులు వరుసగా విలేకరులతో మాట్లాడుతున్నారు. 'బ్రో' సినిమాలో మంత్రి అంబటి రాంబాబు పాత్రను పెట్టి హేళన చేయడాన్ని విమర్శించారు. 'మీరు గిల్లితే ఎదుటివారూ గిల్లుతారు. అది చూడలేకపోతున్నానని బాధపడితే కుదరదు' అంటూ మాజీ మంత్రి పేర్ని నాని వ్యాఖ్యానించారు. అమరావతిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 'వ్యక్తిగతంగా నేను చిరంజీవిగారికి అభిమానిని. ఆయన నా హీరో. చదువుకునే రోజుల్లో ఆయన సినిమా విడుదలైతే దండలు వేసిన సందర్భాలూ ఉన్నాయి. ప్రభుత్వంపై అభిమాన హీరో చిరంజీవి వ్యాఖ్యలు చేసి ఉంటే, ఒక అభిమానిగా ఆయనకు ఒక విషయం చెప్పాలనుకుంటున్నా. హైదరాబాద్ ఫిలింనగర్ నుంచి ఆంధ్రప్రదేశ్ సచివాలయానికి ఎంత దూరమో.. ఇక్కడి నుంచి అక్కడికీ అంతే దూరం. ధృతరాష్ట్రుని పుత్రప్రేమ అప్పుడు రాజ్యానికి నష్టం చేకూర్చింది. ఈరోజు అలాంటి ప్రేమవల్ల సమాజానికి నష్టం చేకూరే పరిస్థితులు వస్తాయి. సినిమాలు, రాజకీయాలు రెండూ వేర్వేరు. చిరంజీవి, రామ్‌చరణ్, జూ. ఎన్టీఆర్, ప్రభాస్, రవితేజ, మహేశ్‌బాబు, ఇతర నటీనటులపై ఏ రాజకీయ పార్టీ వ్యాఖ్యలు చేయలేదు. కానీ, సంక్రాంతికి డ్యాన్స్ వేసిన ఒక రాజకీయ నాయకుడిని అవమాన పరిచేలా సినిమాలో సన్నివేశం పెట్టారు. అసలు కథకు సంబంధం లేని విషయాన్ని ఒక నటుడి పాత్ర ప్రవేశపెట్టి, కక్ష తీర్చుకోవాలనుకున్నప్పుడు అన్నీ పరిణామాలను ఎదుర్కోక తప్పదు. అదేదో సినిమాలో 'గిచ్చితే గిల్లించుకోవాలి' అనే డైలాగ్ ఉంది. అది సినిమాలో బాగుంటుందని కానీ, నిజ జీవితంలో నువ్వు గిల్లితే, ఎదుటి వారూ గిల్లుతారు. ఇండస్ట్రీలోని ఏ నటుడి రెమ్యునరేషన్ గురించి ఎప్పుడూ మాట్లాడలేదు. అవతలి వ్యక్తిని తిట్టినప్పుడు బాగుందని అనిపిస్తే, 'మా అబ్బాయినో, అమ్మాయినో తిడుతుంటే చూడలేకపోతున్నా' అనడం కుదరదు. విలన్‌ను హీరో తిడుతుంటే చూడటానికి సినిమాల్లోనే బాగుంటుంది' అని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు.

**ముందు తమ్ముడికి సలహా ఇస్తే బాగుండేది: అమర్నాథ్**

చిరంజీవి చేసిన వ్యాఖ్యలపై మంత్రి గుడివాడ అమర్నాథ్ కూడా స్పందించారు. ''చిరంజీవి అంటే నాకు గౌరవం ఉంది. సినిమాల్లోకి రాజకీయాలను లాగొద్దని అన్నట్లు నాకు తెలిసింది. అది మాకంటే ముందు ఆ మురికి మాటలు మాట్లాడిన వారి తమ్ముడికి చెప్పి ఉంటే బాగుండేది. ఆ తర్వాత మాకు, మా ప్రభుత్వానికి, మా రాజకీయ పార్టీలకూ సలహా ఇస్తే ఇంకా బాగుంటుందని నా అభిప్రాయం. ఈ రకంగా ఏది పడితే, అది మాట్లాడటం సరికాదు. సినిమాల్లోకి రాజకీయాలను తీసుకొచ్చింది ఎవరో అందరికీ తెలుసు. ఒక రాష్ట్ర మంత్రి అయిన అంబటి రాంబాబును పాత్ర పెట్టి, హేళన చేశారు. పైగా అది మంత్రి పాత్రేనని ఆ సినిమాలో నటించిన ఎవరికీ చెప్పే ధైర్యం లేదు. మళ్లీ ఎవరైనా ఏదైనా అంటే బాధపడుతున్నారు'' అని అమర్నాథ్ అన్నారు.

# జగన్ పాలనలో ఇంకెన్ని సిత్రాలు చూడాలో..

(మొదటిపేజీ తరువాయి)

గుండ్లకమ్మ, పులిచింతల గేట్లు కొట్టుకుపోయాయి. పులకేసి పాలనలో రాష్ట్ర ప్రజలు ఇంకా ఎన్ని సిత్రాలు చూడాలో అని లోకేశ్ ఎద్దేవా చేశారు.

**ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి కాదు.. క్యాష్ మహేష్ రెడ్డి: లోకేశ్**

ప్రజలు కష్టాల్లో ఉంటే సీఎం జగన్ తాడేపల్లి ప్యాలెస్లో పడుకుంటారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. చంద్రబాబు ప్రాజెక్టుల సందర్శనకు వెళ్తే రాళ్లు వేయిస్తున్నారు.. బాంబులకే భయపడని కుటుంబం రాళ్లకు భయపడు తుందా? అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ హయాంలోనే గురజాల అభివృద్ధి జరిగిందని, ఈ నాలుగేళ్లలో కాసు మహేష్రెడ్డి గురజాలకు ఏం చేశారని లోకేశ్ నిలదీశారు. అక్రమ మైనింగ్ ద్వారా మహేష్రెడ్డి రూ.వెయ్యి కోట్లు సంపాదించారని, నరసరావుపేటలో పెద్ద షాపింగ్ కాంప్లెక్స్ కడుతున్నారని ఆరోపించారు. భూ దందాలు, అక్రమ మద్యం, ఇసుక రవాణా, పేకాట క్లబ్బులు, గంజాయి విక్రయాల ద్వారా భారీగా దోచుకున్నారని విమర్శించారు. ఇప్పటివరకు 15మంది టీడీపీ కార్యకర్తలను చంపారని, గురజాలలో కాసు మహేష్రెడ్డి అరాచకాలకు ప్రజలు భయపడుతున్నారన్నారు. కొద్ది నెలలు ఆగితే.. క్యాష్ మహేశ్‌ను క్యాట్ మహేష్ చేసే బాధ్యత లోకేష్ తీసకుంటాడని తెలిపారు.

**రాజధాని రైతులు జగన్‌కు సినిమా చూపించారు**

అమరావతి ముంపు ప్రాంతమని, శ్మశానమని అన్నారు. రాజధాని రైతులు జగన్కు సినిమా చూపించారు. అమరావతి రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ తెలుగుదేశం విధానం. ప్రజలకు నాసిరకం మద్యం అమ్ముతూ జగన్ ప్రజల రక్తం తాగుతున్నారు. మద్యం ధరలు అధికంగా పెంచి జే ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. నాసిరకం మద్యం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోంది. మహిళల తాళిబొట్లు తెంపుతున్న పాపం ఊరికే పోదు అని లోకేశ్ వ్యాఖ్యానించారు.

# ప్రాజెక్టును పూర్తి చేసేది సీఎం జగన్ మాత్రమే

పోలవరం, ఆగస్టు 8 (మనం న్యూస్): డయాఫ్రమ్ వాల్ నిర్మాణంలో చంద్రబాబు నాయుడు చేసిన తప్పిదం పోలవరం ప్రాజెక్ట్ కు శనిలా వెంటాడుతోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చే సమయానికి పోలవరం పనులు, తమ ప్రభుత్వం హయాంలో చేపట్టిన పోలవరం ప్రాజెక్ట్ పనుల ప్రగతిని నాడునేడు విధానంలో అధికారులకు, పాత్రికేయులకు ప్రాజెక్ట్ సైట్‌లో పర్యటించి తెలియజేసారు. అనంతరం ప్రాజెక్ట్ సమావేశపు హాలులో పాత్రికేయులతో మంత్రి రాంబాబు మాట్లాడుతూ దివంగత నేత వై.ఎస్. రాజశేఖరరెడ్డి హయాంలో వేగవంతమైన పోలవరం పనులను ఆయన కుమారుడు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తారన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పై చంద్రబాబు నాయుడు అసత్యాలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారని, ప్రాజెక్ట్ పనులపై వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఎగువ, దిగువ కాఫర్ డాంలు, అప్రోచ్ ఛానల్, పైలట్ ఛానల్, స్పిల్ ఛానెల్,స్పిల్ వే పూర్తి చేయకుండా నది నీరు మళ్లించకుండా డయాఫ్రమ్ వాల్ నిర్మించడమే చంద్రబాబు నాయుడు చేసిన చారిత్రాత్మకమైన తప్పిదమని, దీని కారణంగానే 201920లలో వచ్చిన వరదల కారణంగా డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్నదన్నారు. చంద్రబాబు నాయుడుని తాను ఎప్పటి నుండో తన ప్రశ్నలకు సమాధానం చెప్పమని అడుగుతున్నానన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్మించవలసిన జాతీయ ప్రాజెక్ట్‌ను తాను నిర్మిస్తానని ఎందుకు ఒప్పుకున్నారని, 2018లో పూర్తిచేసి జాతికి అంకితం చేస్తానని ఎందుకు పూర్తి చేయలేక పోయారని, ఎగువ, దిగువ కాఫర్ డాంలు పూర్తి చేయకుండా డయాఫ్రమ్ వాల్ ఎందుకు నిర్మించారని, 2016 సంవత్సరంలో 201314 రేట్లు ప్రకారం నిర్మిస్తామని కేంద్రం ఎందుకు ఒప్పుకున్నారని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడుకు ప్రాజెక్ట్లపై, వ్యవసాయంపై చిత్తశుద్ధి లేదని, ఎన్నికల ప్రచారం కోసమే ప్రాజెక్ట్ ల వద్దకు పర్యటిస్తున్నారన్నారు. పోలవరం ప్రాజెక్ట్ కు 45. 72 కాంటూర్‌కె నిర్మిస్తామని, 41.15 తగ్గిస్తామని ప్రచారం నిజం కాదన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణంలో మూడు దశలు ఉంటాయని, మొదటి దశలో 41. 15 కాంటూర్ వరకు నిర్మించి నీటి నిల్వ చేసి పరిశీలిస్తామని, ఏమైనా సమస్యలు ఉంటె గుర్తిస్తామన్నారు, సరిచేస్తామన్నారు. అనంతరం రెండవ దశలో కూడా అదేవిధంగా పరిశీలిస్తామన్నారు. చివరిగా 45. 72 కాంటూర్‌తో ప్రాజెక్ట్‌ను నిర్మిస్తామన్నారు. నిర్మిస్తామన్నారు. పోలవరం ప్రాజెక్ట్ 194 టి.ఎం.సి., నీటిని నిల్వ చేసే సామర్థ్యం గల ప్రాజెక్ట్ అన్నారు. 56లక్షల క్యూసెక్కుల వరద నీటిని తట్టుకుంటుందన్నారు. ఇప్పటివరకు అత్యధికంగా 36 లక్షల క్యూసెక్కుల వరద నీరు 2016 సంవత్సరంలో నమోదైందన్నారు. 41. 15 కాంటూర్ వరకు 119 టి.ఎం.సి., నీరు నిల్వ సామర్ధ్యము ఉంటుందన్నారు. 201718 సంవత్సరం రేట్ల ప్రకారం పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి 55 వేల కోట్ల రూపాయలు ఖర్చవుతుందన్నారు. 41. 15 కాంటూర్ వరకు 20 వేల 946 కుటుంబాలకు కుటుంబాలు నిరాశ్రయులవుతారని, వారికి పునరావాసం కల్పించాలన్నారు. 45. 72 కాంటూర్‌కు మరో 16 వేల 642 కుటుంబాలు నిరాశ్రయులవుతారని, వారికి పునరావాసం కల్పించాల్సి ఉంటుందన్నారు. ప్రాజెక్ట్ మొదటి దశలో 41. 15 కాంటూర్ వరకు నిర్మాణానికి 19 వేల కోట్ల రూపాయలు ఖర్చువుతుందని, భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ నిమిత్తం 7394 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనులు ఎక్కడా ఆగలేదన్నారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా చేసిన పనులను స్పిల్ వే, స్పిల్ ఛానల్, అప్పోచ్ ఛానల్, స్పిల్ వె, గేట్లు, ఎగువ, దిగువ కాఫర్ డాం లను తాము పూర్తి చేశామన్నారు. తాము పూర్తి చేసిన బూత్గిలిజా పై చంద్రబాబు నడిచి వెళ్లి తమ ప్రభుత్వాన్ని విమర్శించడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే నన్నారు. గత ప్రభుత్వం ప్రాజెక్ట్ నిర్మాణంపై దృష్టి పెట్టకుండా కేవలం ప్రచారానికి, బస్సు యాత్రలకు, భోజనాలకు, బజనలకే ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. మంత్రి వెంట పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు, ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ ఆదిత్య,,ఈయన్ సి నారాయణరెడ్డి, సిఇ సుధాకర్ బాబు, యస్ ఈ నరసింహమూర్తి, ప్రభృతులు ఉన్నారు. అధికారులు మీడియా ప్రతినిధులతో ఎగువ, దిగువ కాఫర్ డాం, స్పిల్ వే, దయాఫ్రమ్ వాల్ పనులను పరిశీలించారు. గత ప్రభుత్వం తమ ప్రభుత్వం సమయాలలో చేపట్టిన నిర్మాణ పనులపై నాడు నేడు ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా తెలియజేసారు.

## ఇళ్ల నిర్మాణాలపై హైకోర్టు స్టే

- సుప్రీంను ఆశ్రయించిన ఎపి ప్రభుత్వం

అమరావతి, ఆగస్టు 8 (మనం న్యూస్): రాజధాని అమరావతిలో ఆర్5 జోన్‌లో ఇళ్ల నిర్మాణంపై హైకోర్టు ఇచ్చిన స్టే ఉత్తర్వులను ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌కు న్యాయస్థానం డైరీ నంబర్ కేటాయించింది. మరో వారంలో విచారణకు వచ్చే అవకాశం ఉంది. రాజధానిలోని 9 గ్రామాల రైతులు కేవియట్ పిటిషన్‌ను కూడా సుప్రీంకోర్టులో దాఖలు చేశారు. తమ వాదనలు కూడా వినాలని రాజధాని రైతులు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆర్ 5 జోన్ చట్ట విరుద్ధమంటూ రాజధాని ప్రాంత రైతు సంక్షేమ సంఘాలు, రాయపూడి దళిత బహుజన సంక్షేమ సంఘాలు వేసిన పిటిషన్ విచారించిన త్రిసభ్య ధర్మాసనం.. ఇళ్ల నిర్మాణంపై స్టే ఇచ్చింది. ప్రభుత్వం ఇక్కడ వివిధ వర్గాలకు ఇళ్లు కట్టించేందుకు 1402 ఎకరాలు కేటాయించింది. ఇందులో గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన వారిని లబ్ధిదారులుగా చేసింది. దీనిపైనే అమరావతి రైతులు పోరాటం చేస్తున్నారు. మాస్టర్ ఎలాన్ మార్చడం చట్ట విరుద్ధమని వారు వాదిస్తున్నారు. హైకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పులో కీలక అంశాలు ఉన్నాయి. అమరావతి ఆర్5 జోన్‌లో చేపట్టే ఇళ్ల నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని ఏపీ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. సుప్రీం ఉత్తర్వుల ప్రకారం పేదలకు ఇస్తున్న పట్టాలు అంతిమ తీర్పునకు లోబడి ఉంటాయని హైకోర్టు ధర్మాసనం గుర్తు చేసింది. స్థలం ఇవ్వడానికి మాత్రమే అనుమతి గానీ కట్టడానికి కాదనిస్పష్టం చేసింది.

## ఆర్బీఐ ఎంపీసీ భేటీ ప్రారంభం..

(మొదటిపేజీ తరువాయి)

రోజుల పాటు సమీక్ష నిర్వహించనుంది. రేపు గవర్నర్ శక్తికింత్ దాస్ పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను వెల్లడించనున్నారు. ద్రవ్యోల్బణం అదుపు చేసేందుకు గతేడాది మే నుంచి ఆర్బీఐ వడ్డీ రేట్లను పెంచుతూ వస్తోంది. చివరి సారిగా ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన ఎంపీసీ భేటీలో 6.25 శాతంగా ఉన్న రెపో రేటును 6.5 శాతానికి పెంచింది. ఫిబ్రవరి తర్వాత జరిగిన రెండు భేటీల్లోనూ వడ్డీ రేట్ల జోలికి పోలేదు. ఈ నేపథ్యంలో ద్వైమాసిక భేటీలోనూ వడ్డీ రేట్లలో పెంపు ఉండబోదని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో కీలకంగా పరిగణించే రెపో వడ్డీ రేట్లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యథాతథంగా ఉంచే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అంతర్జాతీయంగా నెలకొన్న పరిణామాలు, భౌగోళికంగా ఉన్న అనిశ్చితుల కారణంగా వడ్డీ రేట్లులో ఎటువంటి మార్పులు ఉండబోవని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇటీవల పెరిగి టమాటా ధరలు ఎంపీసీ భేటీపై ప్రభావం చూపబోవని మరికొందరు అభిప్రాయపడ్డారు. వడ్డీ రేట్లు స్థిరంగా కానసాగిస్తే వ్యక్తిగత, గృహరుణాల్లో వృద్ధి నమోదయ్యే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## పాత ఇంటికే రాహుల్..

న్యూఢిల్లీ, ఆగస్టు 8 : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరించడంతో ఆయనకు ఢిల్లీలోని 12 తుగ్లక్ లేన్ బంగ్లాను తిరిగి కేటాయించారు. గతంలో లోక్‌సభ స్పీకర్ నిర్ణయంతో రాహుల్ వెంటనే ఇంటిని ఖాళీ చేశారు. ఇప్పుడు సుప్రీం తీర్పుతో లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరించడంతో పాటు, బంగ్లాను కూడా కేటాయించారు. మోదీ ఇంటి పేరు కేసులో రాహుల్ గాంధీకి సూరత్ కోర్టు రెండేండ్ల జైలు శిక్ష విధించడంతో ఎంపీగా రాహుల్‌పై అనర్హత వేటు పడింది. దీంతో ఈ ఏడాది ఏప్రిల్‌లో ఆయన తన అధికారిక బంగ్లాను ఖాళీ చేశారు. సుప్రీంకోర్టులో పరువు నష్టం కేసు నుంచి రాహుల్‌కు ఊరట లభించడంతో ఆయనకు ఎంపీ హోదాను లోక్‌సభ సెక్రటేరియట్ పునరుద్ధరించింది. దీంతో రాహుల్‌కు తిరిగి 12 తుగ్లక్ లేన్ బంగ్లాను అధికారులు కేటాయించారు. తన అధికారిక నివాసం తిరిగి తనకు కేటాయించడంపై స్పందించాలని రాహుల్‌ను కోరగా భారత్ అంతా తన ఇల్లేనని వ్యాఖ్యానించారు. 2004 సార్వత్రిక ఎన్నికల్లో అమేథీ నుంచి గెలుపొందిన రాహుల్ గాంధీకి తొలిసారిగా ఈ బంగ్లాను కేటాయించారు. ఇక సూరత్ కోర్టు తీర్పు నేపథ్యంలో 12 తుగ్లక్ లేన్ బంగ్లాను ఖాళీ చేయాలని ఈ ఏడాది ఏప్రిల్‌లో లోక్‌సభ హౌసింగ్ కమిటీ ఆయనకు నోటీసులు జారీ చేసింది.

## టీటీడీ ఛైర్మన్ పదవి రాజకీయ పునరావాసానికి కావొద్దు: పురందేశ్వరి

అమరావతి: తితిదే ఛైర్మన్ అన్నది రాజకీయ పునరావాస పదవి కాకూడదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. హిందూ ధర్మంపై నమ్మకం ఉన్నవాళ్లే ఆ పదవికి న్యాయం చేయగలరని పేర్కొన్నారు. ఇంతకుముందు వైకాపా ప్రభుత్వం 80 మంది సభ్యులతో ధర్మకర్తల మండలి నియామకం చేపట్టింది. దానిపై గళం విప్పిన తర్వాత 52 మంది నియామకం నిలిపివేశారు. ప్రభుత్వం ఈ నియామకాలను రాజకీయ పునరావాసంగానే పరిగణిస్తోందని అర్థమవుతోంది. తితిదే ఛైర్మన్ పదవికి హిందూ ధర్మంపై నమ్మకం ఉన్నవారిని.. ఆ ధర్మాన్ని అనుసరించేవారినే నియమించాలి అని పురందేశ్వరి ట్వీట్ చేశారు. ఇటీవల తితిదే నూతన ఛైర్మన్గా వైకాపా ఎమ్మెల్యే భూమన కరుణాకర్రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ నేపథ్యంలో పురందేశ్వరి ట్వీట్ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## శ్రీసిటీ 15వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం

- విశేష స్పందన
- 425 మందికి పైగా పరిశ్రమల ఉద్యోగుల రక్తదానం



శ్రీసిటీ, ఆగస్టు 8, మనం న్యూస్: శ్రీసిటీ 15వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం శ్రీసిటీలో రెండు వేర్వేరు ప్రదేశాల్లో రక్తదాన శిబిరం నిర్వహించారు. శ్రీసిటీ ఫౌండేషన్, నెల్లూరులోని ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీసిటీ ట్రేడ్ సెంటర్, బిజినెస్ సెంటర్ లో రక్తదాన కేంద్రాలను ఏర్పాటు చేయగా, సుమారు 425 మంది వాలంటీర్లు, పరిశ్రమల ఉద్యోగులు రక్తదానం చేశారు. గతంలో శిబిరాలను మించి విశేషంగా ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛంద రక్తదానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రాణాలను రక్షించే కీలక ప్రక్రియ అయిన రక్తదానంలో భాగస్వాములు కావడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ ఆయన అభినందనలు తెలిపారు. శ్రీసిటీ 15వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టిన ఈ కార్యక్రమానికి మంచి స్పందన రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి ప్రయోజనం చేకూర్చేందుకు వీలుగా రక్తదాతల డేటాబేస్ను శ్రీసిటీ ఫౌండేషన్ అందుబాటులో ఉంచుతుందని ఆయన తెలిపారు.ఉదయం 9.30 గంటలకు శిబిరం ప్రారంభమై సాయంత్రం 4.30 వరకు కొనసాగింది. ఎక్సెంట్ ఫార్మా,బ్రేక్స్ ఇండియా,డానియలి, ఇసుజు, పయోలాక్స్,తోరే ఇండస్ట్రీస్,ఏసియన్, తోరే, ఎం ఎం డి, ఇతర పలు పరిశ్రమలకు చెందిన ఉద్యోగులు రక్తదానం చేశారు. సూళూరుపేట ప్రభుత్వాసుపత్రి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ రమేష్ వైద్య పరీక్షలు చేయగా,నెల్లూరులోని ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ పీఆర్వో ఎం.మధుసూధనరావు నేతృత్వంలోని బృందం ఈ శిబిరాన్ని నిర్వహించింది. శ్రీసిటీ ఫౌండేషన్ అధికారులు ఏర్పాట్లను సమన్వయం చేశారు. శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) రమేష్ కుమార్,సెక్యూరిటీ చీఫ్ వై.రమేష్, హెచ్ ఆర్ ప్రతినిధి వి.శివకుమార్ రెడ్డి, శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు .

## ఆగస్టు 17న వాచీలు టెండర్ కమ్ వేలం

తిరుపతి(టీటీడీ),ఆగస్ట్ 8, మనం న్యూస్: తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలలో హుండీ ద్వారా భక్తులు కానుకగా సమర్పించినవాచీలను ఆగస్టు 17నటెండర్ కమ్ వేలం వేయనున్నారు. ఇందులో హెచ్ఎంటి, సీకో, సిటిజన్, టైమ్స్, సోని, టైటాన్, క్యాషియో, టైమెక్స్, ఆల్విన్, సొనాట, టైమ్వెల్, ఫాస్ట్రాక్ కంపెనీల వాచీలున్నాయి. కొత్తవి/ఉపయోగించిన/పాక్షికంగా దెబ్బతిన్నవాచీలు మొత్తం 14 లాట్లు వేలంలో ఉంచారు.ఇతర వివరాలకు తిరుపతిలోని టీటీడీమార్కెటింగ్ కార్యాలయాన్ని 0877- 22644 29 నంబరులో కార్యాలయ వేళల్లో సంప్రదించగలరు.

## నేడు ఉద్యానశాఖ ద్వారా మామిడి రైతులకు అవగాహన కార్యక్రమం



రామకుప్పం, ఆగస్టు 8, మనం న్యూస్ : రామకుప్పం మండల మామిడి రైతులకు వై. ఎస్సార్ సర్కిల్ సమీపంలో నేడు బుధవారం జిల్లా ఉద్యాన శాఖదికారి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహ న కార్యక్రమం జరుగుతుందని కుప్పం ఉద్యానశాఖదికారిణి దింపు ప్రియా తెలిజేశారు ఈ కార్యక్రమం నేడు బుధవారం మధ్యాహ్నం 1 గంటకి కెంపసముద్రం రోడ్డు గోవర్ధన్ సర్వరీ ఎదురుగా సైపుల్లా మామిడి తోటలో జరుగుతుందని తెలిపారు మామిడి రైతులకు మామిడి తోటలో కోత అనంతరం తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు కొమ్మల కత్తిరింపు మీద తోటలో లైవ్ గా ట్రైనింగ్ ఇవ్వడానికి తిరుపతి నుండి శాస్త్రవేత్తలు వస్తున్నారు కావున మండలం లోని ప్రతి మామిడి రైతులు అందరూ ఈ సదవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రైతులకు వ్యవసాయ కిట్లు అందజేసిన ఎమ్మెల్యే



శ్రీకాళహస్తి, ఆగస్టు 8, మనం న్యూస్ : ప్రకృతి వ్యవసాయం తోనే ఆరోగ్యం అని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయం చేసే 1925మంది ఎస్సీ రైతులకు ప్రకృతి వ్యవసాయం కిట్లు, విత్తనాలు సరఫరా చేశారు. ఈ విత్తనం ఒక్కొక్క కిట్టు విలువరూ 9500 కాగా ఇది పూర్తిగా 100% సబ్సిడీతో ఎస్సీ రైతులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ యు నరసింహులు, చింతా రాజేంద్ర తదితర ఎస్సీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుంగనూరు ఘటనలో కంటి చూపు కోల్పోయిన రణధీర్‌కు

# రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా

- దుర్ఘటనలో గాయపడిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది
- జిల్లా కలెక్టర్
- ఒక కంటి చూపును సైతం పోగొట్టుకున్న కానిస్టేబుల్ రణధీర్ పరిస్థితి చాలా బాధాకరం
- జిల్లా ఎస్పీ





చిత్తూరు,ఆగస్టు 8, మనం న్యూస్ : పుంగనూరు ఘటన లో కంటి చూపు కోల్పోయిన రణధీర్ కు స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించడంతో పాటు వారి కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. నారాయణ స్వామి పేర్కొన్నారు. మంగళవారం చిత్తూరు పోలీస్ గెస్ట్ హౌస్ నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. నారాయణ స్వామి, జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి, జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి సమక్షంలో ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ... పుంగనూరు ఘటన లో కంటి చూపు కోల్పోయిన రణధీర్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి స్పందించి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారని, దీని తో పాటు వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదు కుంటామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. పుంగనూరు ఘటనలో పోలీసులు సంయమనం పాటించాలని, ఈ విషయంలో పోలీసులను ఉప ముఖ్యమంత్రి అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల పుంగనూరులో జరిగిన దుర్ఘటనలో కొంత మంది పోలీస్ సిబ్బందికి చిన్నపాటి గాయాలు మరికొందరికి తీవ్ర గాయాలు కావడం జరిగిందని, అందులో రణధీర్ అనే కానిస్టేబుల్ కు ఒక కన్ను బాగా దెబ్బ తిన్నదని, వీరికి నిష్ణాతులైన సర్జన్ ల ద్వారా వైద్యం అందించడం జరిగిందని, అవకాశాన్ని బట్టి దెబ్బతిన్న కంటికి బదులు మరొక కన్ను అమర్చడానికి పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈ దుర్ఘటనలో గాయాల పాలైన రణధీర్ కుటుంబం ప్రస్తుతం ఉన్న ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవడానికి ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి రూ.10 లక్షలు ఎక్స్ గ్రేషియా ను ప్రకటించారని తెలిపారు. జిల్లా ఎస్ పి మాట్లాడుతూ ఈ నెల 04-08-2023 వ తేదీన మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పుంగనూరు కార్యక్రమం నేపద్యంలో జరిగినటువంటి విధ్వంస కాండలో తన ఎడమ కంటి చూపును పోగొట్టు కున్న సత్య సాయి జిల్లా నందు ఎస్.టి.ఎఫ్. లో విధులు నిర్వహిస్తున్న ఏ.ఆర్. కాని స్టేబుల్ రణధీర్, ౹ా 2440 కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి సహాయక నిధి నుండి 10 లక్షల రూపాయలను ప్రకటించడంజరిగినదని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి పుంగనూరు కార్యక్రమం నేపథ్యం లో విధి నిర్వహణ లో ఉన్న పోలీసుల ను విచక్షణా రహితంగా బీర్ బాటిల్స్,కర్రలు, రాళ్ళతో దాడి చేసిన దురదృష్టకర సంఘటనలో 13 మంది పోలీసులు తీవ్ర గాయాల పాలవ్వగా 50 మంది పోలీసులకు స్వల్పగాయాల య్యాయని,ఇందులో రణధీర్ అనే కానిస్టేబుల్ అల్లరి మూకలను నిరోదించే క్రమంలో తన కంటి చూపును పోగొట్టుకోవడం చాలా భాదాకరమని తెలిపారు.ఇంత మంది పోలీసులు గాయాలపాలైన కూడా కొంత మంది పోలీసులే పరోక్షంగా కారణ మంటూ విషప్రచారానికి తెరలేపారని దీని పై పత్రికా ముఖాన నిజానిజాలు స్పష్టం చేస్తానని తెలుపు తూ ఆరోజు అన్నమయ్య జిల్లా అంగళ్ల లో రెండు వర్గాలు తలపడ్డారని అంగళ్ల నుండి సుమారు 30 కిలో మీటర్ల దూరంలో ఉన్న పుంగనూరు బోర్డర్ దగ్గర గాయ పడిన రణధీర్ విధి నిర్వహణలోఉన్నాడని ఆ ప్రాంతంలో గొడవ సమయానికి సుమారు 2 కిలోమీటర్ల వరకు కూడా ఏ పార్టీ వారు కానీ ప్రజలు కానీ ఎవరు లేరని, ఎవరైతే పోలీసులపై విషప్రచారంచేస్తున్నారో అది అంత వట్టి మాటలే అని దానికి ఏవిధమైనఆధారాలు లేవని ఇది కేవలం ముందస్తు చర్యలో భాగంగానే కొంత మంది అల్లరి మూకలు అల్లర్లు సృష్టించాలనేనెపంతో అమాయకులైన పోలీసులపైవిచక్షణా రహితంగా దాడులు చేసారు.ఆరోజు సంఘటనసమయంలో రణధీర్ లాంటి పోలీసు సిబ్బంది అక్కడవెనుతిరిగింటేఅల్లరిమూకలు ఎటు వంటి విధ్వంసాలు చేసింటారో మన ఊహకే అందనిది. అతను తన కంటి చూపును కోల్పోయింది తన బార్య బిడ్డలా కోసమో తన కుటుంబం కోసమో వారి బందువుల కోసమో కాదు తన విధి నిర్వహణలో ముందుకు దూసుకొస్తున్న అల్లరి మూకలను కట్టడి చేసి శాంతి భద్రతలు కాపాడాలనే ఉద్దేశంతో తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి రాళ్ళ దాడిని ఎదుర్కొని లా ఆర్డర్ ను కాపాడాడు.పోలీసుల త్యాగాలను గుర్తించకపోయినా పర్వాలేదు అవహేళన చేయకుండా ఉంటే చాలని తెలిపారు. పోలీస్ డిపార్టు మెంటు నిష్పక్ష పాతంగాఎల్లప్పుడూ ప్రజల ధన, మన ప్రాణాలుకాపాడడానికి శాంతి భద్రతలు కాపాడడానికి నిరంతరం విధులు నిర్వర్తిస్తుంటారు. పోలీసులు ఏ పార్టీ కి అతీతం కాదు. జరిగిన ఈ గొడవలో పోలీసులు అత్యంత సమన్వయం పాటించి వారి వద్ద ఆయుధాలు ఉన్న కూడా తొందరపాటు చర్యలకు లోను కాకుండా నియంత్రణతో గాయాలపాలైన కూడా తమ విధి నిర్వర్తిస్తూ ప్రజలకు మరియు శాంతి భద్రతలకు ఎటు వంటి భంగం కలగకుండా అల్లరి మూకలను కట్టడి చేయడంలో పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరు లా ఆర్డర్‌ను చక్కగా నిర్వహించారని, ఇంతటి విధ్వంసం జరిగిన పోలీసులకు తీవ్రగాయాలయ్యాయి కాని ప్రజలకు ఎటువంటి గాయాలు కానీ అవ్వలేదని తెలిపారు.ఈ సందర్భముగా జిల్లా ఎస్పీ గారు రణధీర్ కు మరియు అతని కుటుంబ సభ్యులకు భరోసా ఇస్తూ పోలీస్ డిపార్టుమెంటు తరపున వారి కుటుంబానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలుఅందిస్తామని తెలిపారు.పోలీసులపై దాడుల కు పాల్పడిన వారు ఎంతటి వారైన ఉపేక్షించేది లేదని ఇప్పటికే 75 మంది పై కేసులు నమోదు చేసామని మిగిలిన వారిని కూడా గుర్తించి అరెస్ట్ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ ఎల్. సుధాకర్, అడిషనల్ ఎస్పీ ౹ాజుదీ శ్రీమతి శ్రీలక్ష్మి, ఎస్.బి. డి.ఎస్పీ శ్రీ శ్రీనివాస రెడ్డి, ఒకటవ పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీ విశ్వనాథ రెడ్డి, ఆర్.ఐ. శ్రీ మధు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ సమీక్షా సమావేశం



రామకుప్పం, ఆగస్టు 8, మనం న్యూస్ : రామకుప్పం మండల సమావేశ భవనంలో మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమా లుపై మంగళ వారం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు సర్పంచులు ఎంపి.టి.సిలు అధి కార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు సెప్టెంబర్ 30 కల్లా పూర్తి చేయాలని అధికార్లని ఆదేశించారు పంచాయతీ రాజ్ ఎస్ ఈ చంద్రశేఖర్ రెడ్డి తో కలసి రామ కుప్పం మండల పరిధి లో నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు, జగనన్న పాల వెల్లువ, గృహ నిర్మాణం, ఓటిఎస్, నా భుమి - సచివాలయ పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న గ్రామ సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు,విలేజ్ హెల్త్ క్లినిక్ లు,డిజిటల్ లైబ్రరీలు భవనాలు సెప్టెంబర్ 30 నాటి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అదేశించి యున్నారని తెలిపారు. గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేయడంతోపాటు గ్రామ సచివా లయాలు, రైతు భరోసా కేంద్రాలు,వైయస్సార్ హెల్త్ క్లినిక్ ల నిర్మా ణానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, ఈ భవనాలనువేగవంతంగా పనులను పూర్తి చేయాలన్నారు. బిల్లులకు సంబంధించి ఎట్టి పరిస్థితు ల్లోనూ పెండింగ్‌లో లేకుండ అప్లోడ్ చేయాలన్నారు. మండలంలో ప్రస్తు తం వివిధ దశలలో భవనాలు నిర్మాణా పనులు జరుగుతున్నాయని, వీటిని వెంటనే వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.జగనన్న పాల వెల్లుకు సంబంధించి వీఆర్వోలు గ్రామ వాలంటర్లు సమన్వయం తో రిజిస్ట్రేషన్ లు పూర్తి చేయాలని ఆదేశించారు.నవరత్నాలు పెదలంద రికి ఇళ్ల పథకం ద్వారా ఇళ్లకు అర్హులైన పెదలందరికి ఇళ్ల మంజూరు చేయడం జరిగిందని, లబ్ధిదారులు గృహాలు నిర్మించు కొనేల గృహ నిర్మాణం సంస్థ అధికారులు, సచివాలయ సిబ్బంది అందురు సమన్వయంతో పని చేసి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు అదేవిదంగా ఓ టి ఎస్ పెండింగ్ లో ఉన్న వాటిని కూడా పూర్తి చేయాలని సంబందితా అధికారులని ఆదేశించారు.నా భూమి - నాదేశం కార్యక్రమానికి సంబంధించి 9 న మండలం లోని అన్ని పంచాయతీ నందు ర్యాలీ గా వెళ్లి శిలాఫలకం దగ్గరకు వెళ్లి సెల్ఫీ దిగిన ఫొటోలు అప్ లోడు చేయాలని, 10 న అన్ని గ్రామాల నందు ప్రతిజ్ఞ చేయాలి, 11న ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో 75 మొక్కలు నాటలన్నారు కొద్దిగా. మట్టిని తీసుకొచ్చి మండల స్థాయి లో శిలాపలకం వద్ద ఉంచాలన్నారు 14 న వీరులకు వందనం,ద్వారా సన్మానం చేయాలని,15 న జెండా వందనం చేయాలి, 16 న మండల స్థాయి లో సమావేశము జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలు మండలంలోని రోజుకు 5 గ్రామాలలో చేయాలని సంబందితా అధికారులను ఆదేశించారు. 2003 లో విజలాపురం వద్ద టైడీల్ సిల్క్ ప్యాక్టరికి తీసుకున్న భూములకు రైతులకు నష్టపరిహారం చెల్లించనందుకు రైతులకోరిక మేరకు రైతులకు పట్టాలు మంజూరు కోసం తహసీల్దార్ కి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ జెడి.ప్రభాకర్, గృహ నిర్మాణ సంస్థ డీఈ వెంకటే శ్వరావు, ఏ ఈ.సత్యానారాయణ, తహశీల్దార్ మురళి,ఎంపిడిఓ రాధాకృష్ణ, యం పి పి.సుబ్రహ్మణ్యం,కో కన్వీనర్ చంద్రారెడ్డి, మండల కన్వీనర్ బాబు రెడ్డి, పంచాయతీ సెక్రటరీలు, డిజిటల్ అసిస్టెంట్లు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు

## అక్రమ కేసులకు భయపడం

- టిడిపి



రామకుప్పం, ఆగస్టు 8, మనం న్యూస్ : రామకుప్పం మండలంలో మంగళవారం ఐదవరోజు కెంచనబళ్ళ, సింగసముద్రం, విజలాపురం, గ్రామపంచాయితీల్లో బి. సి సెల్ రాష్ట్ర కార్యదర్శి పత్రనారాయణ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షుడు మునస్వామి మండల టి. డి. పి అధ్యక్షుడు ఏ. ఆనందరెడ్డి మాజీ అధ్యక్షుడు సి. ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో టి. డి. పి సైకిల్ యాత్ర జరిగింది ఈ కార్యక్రమంలో వీరు మాట్లాడతూ వైసీపీ నేతలు టి. డి. పి నేతలుపై బానాయిస్తున్న అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు కుప్పం తెలుగు యువత రామకుప్పం మండలంలో చేపట్టిన సైకిల్ యాత్రకి అపూర్వస్పందన లభించిందన్నారు వైసీపీ పాలకుల తీరుపై మండి పడ్డారు.ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటర్ల మనసుని దోచుకోవాలి తప్ప ప్రతిపక్ష నేతలుపై కార్యకర్తలుపై అరాచకాలను ప్రశ్నించిన ప్రజల పై అక్రమ కేసులు బనాయించి భయపెట్టాలని చూడటం తగదన్నారు. కుప్పం నియోజక వర్గంలో చంద్రబాబు నేతృత్వంలో టీడీపీ ప్రభుత్వాలు వేలాది కోట్లతో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడుగు తున్నా మన్నారు వైసీపీ నేతలు తమ ప్రభుత్వంలో కుప్పంలో చేసిన అభివృద్ధి ఏమిలేకపోవడంతో వై. సి. పి వారు అరాచకా లు సృష్టించి ఎన్నికల్లో లబ్ది పొందా లని ప్రయత్నిస్తున్నారని ధ్వజ మెత్తారు. ప్రజలు అన్నీ గమనిసున్నారని రానున్న ఎన్నికల్లో వైసీపీకి తగు విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సారి ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును కుప్పం ప్రజలు లక్షకు ఓట్లు మెజారిటీతో గెలిపించి ఘన విజయం సాధిస్తారన్నారు ఈ కార్యక్రమంలో టి.డి.పి కుటుంబ సభ్యులు తెలుగు యువ త భూత్ కమిటీ క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు శ్రీనివాసులు రెడ్డి, జయ శంకర్, రామమూర్తి,సత్య, నరసింహులు ,మనోహర్, కుమార్, టి.విరవి,చంద్రారెడ్డి,ఎస్.ఓసుబ్రహ్మణ్యం, పాల్గొన్నారు.

## చెన్నై శిరిడి సాయి ఎక్స్‌ప్రెస్ కుప్పంలో నిలుపుదల

కుప్పం, ఆగస్టు 8, మనం న్యూస్ : చెన్నై శిరిడి సాయి ఎక్స్ప్రెస్ ఈనెల 9వ తేదీన కుప్పంలో నిలపదల చాలా ఏళ్లగా కుప్పం ప్రజలు శ్రీ శిరిడి సాయిబాబా వారి దర్శనార్థం కుప్పం నుండి నేరుగా షిరిడికి వెళ్లే చెన్నై శిరిడి సాయి ఎక్స్‌ప్రెస్‌ను (22601-22602) ఈనెల 9 తేదీన కుప్పంలో నిలుపుదల చేయునట్లు రైల్వే అధికారులు ప్రకటించడం పట్ల స్థానిక సాయి మాత సేవా ట్రస్టు వ్యవస్థాపకులు జగదీష్ బాబు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. సాయి మాత సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా చెన్నై- శిరిడి సాయి ఎక్స్ప్రెస్ ను కుప్పంలో నిలుపుదల చేయాలని కోరుతూ చాలా సంవత్సరాల నుండి తీవ్రంగా ప్రయత్నాలు చేయడం జరిగింది. ఇందులో భాగంగా పలుసార్లు కేంద్ర రైల్వే మంత్రులకు, ఢిల్లీలోని రైల్వే బోర్డ్ చైర్మన్‌కు , దక్షిణ పశ్చిమ రైల్వే జీఎం, డి.ఆర్.ఎమ్ లకు మరియు రైల్వే ఉన్నత అధికారులకు చాలాసార్లు వినతి పత్రంతో పాటు కుప్పం ప్రాంతం మరియు కుప్పం పరిసర ప్రాంతాలైన తమిళనాడు, కర్ణాటక ప్రాంతాలలో సాయి భక్తులు ఎక్కువగా ఉన్నందున కుప్పం రైల్వే స్టేషన్లో రైలు నిలుపుదల కు గల ఆవశ్యకతను వివరించి త్వరగా కుప్పంలో శిరిడీ రైలు నిలుపుదలకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తులు చేయడం జరిగింది. అదేవిధంగా కేంద్ర రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ గారిని కలిసినప్పుడు అదే రోజు ఢిల్లీలోని రైల్వే బోర్డు అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగింది. చెన్నై- శిరిడి సాయి ఎక్స్ప్రెస్ ను ఈ నెల 9 నుండి కుప్పంలో నిలుపుటకు రైల్వే అధికారులు అంగీకరించిన పట్ల కుప్పంలో నిలుపుటకు కృషిచేసిన కేంద్రా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ గారికి రైల్వే బోర్డు చైర్మన్ అనిల్ కుమార్ లోటి గారికి దక్షిణ పశ్చి మ రైల్వే జీఎం సంజీవ్ కిషోర్ గారికి డిఆర్ఎం ఈశ్వర్ మోహన్ గారికి రైల్వే బోర్డు మెంబర్ మరియు స్థానిక ఎంపీ రెడ్డప్ప గారికి మరియు షిరిడి రైలు కుప్పంలో నిలుపుదలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు చేయడం జరిగింది. కావున కుప్పం ప్రజలు మరియు పరిసర ప్రాంత ప్రజలు మరియు సాయి భక్తులు ఈ అవకాశాన్ని శ్రీ షిరిడి సాయిబాబా ఇచ్చిన అదృష్టం గాను అపూర్వ అవకాశం గాను భావించి ఎక్కువ సంఖ్యలో శిరిడికి ప్రయాణం చేయాలని సాయిబాబా దర్శనం చేసుకోవాలని సాయిమాత సేవటస్ట్ జగదీష్ బాబు కోరుతున్నారు.

**చెన్నై - షిరిడి సాయి నగర్ ఎక్స్‌ప్రెస్ రైలు నిలుచు సమయాలు**

| | | |
|---|---|---|
| కుప్పం నుండి షిరిడికి పోవునపుడు | కుప్పం నుండి బయలుదేరు దినము మరియు సమయం | షిరిడికి చేరు దినము మరియు సమయం |
| | ప్రతి బుధవారం మధ్యా॥ 2:14 గం | ప్రతి గురువారం ఉదయం 11:25 గం |
| షిరిడి నుండి కుప్పంకు పోవునపుడు | షిరిడి నుండి బయలుదేరు దినము మరియు సమయం | కుప్పంలో చేరు దినము మరియు సమయం |
| | ప్రతి శుక్రవారం ఉద॥ 8:25 గం | ప్రతి శనివారం ఉదయం 4:44 గం |

## యోగా ప్రదర్శనలో ప్రతిభ చాటిన శ్రీ శివ సాయి యోగా సెంటర్ విద్యార్థులు



శ్రీకాళహస్తి, ఆగస్టు 8, మనం న్యూస్: యోగా ప్రదర్శనలో శ్రీకాళహస్తి లోని జయ రాంరావు వీధిలో గల శ్రీ శివ సాయి యోగా సెంటర్ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు..ఈ నెల 6వ తేదిన తమిళనాడులోని గుమ్మడిపుండిలో కైరాళి యోగా పిఠం వారు నిర్వహించిన 17వ యోగా ప్రదర్శన లో పాల్గొన్న శ్రీకాళహస్తి విద్యార్థులకు వివిధ స్థానాలు లభించాయి. శివప్రియా శోంపలి (మొదటి), ఎ.శోహిత(రెండవ), డింపుల్ శివాని(రెండవ), శ్రీనిధి వరదన్(మూడవ), శ్రీ సూర్య (మూడవ), శ్రీ చంద్ర (మూడవ), ఎ.నవనీత్(మూడవ) స్థానాలు గెలుచుకున్నారు. యోగా సెంటర్ గురువులైన ఆయిలం సుజాత వంశీధర్ కి కైరాళి యోగా పిఠం వారు యోగా రాణి అన్న బిరుదును ప్రదానం చేసి గౌరవించారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీకాళహస్తి ప్రజలందరూ కూడాను సుజాతకి అభినందనలు తెలియజేశారు.

# ప్రజల ఆరోగ్యం మా బాధ్యత

- రక్త పరీక్షలు మెరుగైన ఆరోగ్యానికి దోహదం
- పేరూరు హరిపురం కాలనీలో ఉచిత వైద్య శిబిరం..
- సందర్శించిన ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి





తిరుపతి రూరల్, ఆగస్టు 8, మనం న్యూస్: ఆరోగ్య వంతమైన జీవితాన్ని గడిపేందుకు ఉచిత వైద్య శిబిరం దోహదం చేస్తుందని, నియోజకవర్గంలోని ప్రజల ఆరోగ్యం మా బాధ్యత అంటూ.. చంద్రగిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. తిరుపతి రూరల్ మండలం పేరూరు హరిపురం కాలనీలో మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. అనంతరం వైద్య పరీక్షలకు విచ్చేసిన ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. రక్త నమూనాల సేకరణ ప్రక్రియను పరిశీలించారు. వైద్య సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కరోనా తరువాత ప్రతి ఒక్కరి శరీరంలో అనేక రకాల మర్పులు చోటుచేసుకున్నాయని వివరించారు. ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ ఉచిత రక్త పరీక్షలు చేయించుకొని ఆరోగ్యవంతులుగా జీవనం సాగించాలని ఆకాంక్షించారు. వారం రోజుల్లో మీ మొబైల్ ఫోన్ కి రక్త పరీక్షల ఫలితాలు వస్తాయని మోహిత్ రెడ్డి అన్నారు. అనంతరం ఆయా రిపోర్టులు నేపద్యంలో వైద్య సేవలను డాక్టర్లు అందజేస్తారని వివరించారు. ఉచిత రక్త పరీక్షల నిర్వహణ పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకన్నా ఎక్కువ బాధ్యతగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వంటి నాయకులు సమాజానికి అవసరమని మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. పేరూరు సర్పంచ్ దామినేటి కేశవులు రక్త పరీక్షలు చేయించుకున్నారు.

## మహిళ ఆత్మహత్యాయత్నం



మదనపల్లి క్రైమ్స్, ఆగస్టు 8, మనం న్యూస్: కుటుంబ కలహాలతో ఓ మహిళ విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన సోమవారం రాత్రి పిటిఎం మండలం, టీ సదుంలో చోటు చేసుకుంది. ఘటనపై పోలీసుల కథనం మేరకు.. టీ. సదుం గ్రామానికి చెందిన శ్రీనివాసులు పొరుగింటికి చెందిన మహిళతో మాట్లాడుతుండడంతో భార్య లక్ష్మీనరసమ్మ (32 ) అనుమానించి గొడవపడింది. దీంతో భార్యాభర్తల మధ్య మాటా.. మాటా.. పరగడంతో ఘర్షణ పడ్డారు. తీవ్ర మనస్తాపానికి గురైన లక్ష్మి నరసమ్మ విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబీకులు 108కు సమాచారం అందించడంతో సిబ్బంది ఆమెను చికిత్సల నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటుంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కుప్పం మాన్ ఫోర్ట్ స్కూల్ విద్యార్థులకు నాలుగు పతకాలు, 8 గోల్డ్ మెడల్




కుప్పం, ఆగస్టు 8, మనం న్యూస్ : తమిళనాడు రాష్ట్రం తిరుపూరులో ఆదివారం నిర్వహించిన తిరుపూర్ ఓపెన్ ఇన్విటే షన్ కరాటే ఛాంపియన్షిప్ 2023 లో కుప్పం మాన్ ఫోర్ట్ స్కూల్ విద్యార్థులు నాలుగు పథకాలు, 8 గోల్ మెడల్ సాధించారనీ స్కూ ల్ కరాటే కోచ్ ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా కరాటే కోచ్ ప్రతాప్ మాట్లాడుతూ 12 మంది విద్యార్థులు ఈ టోర్నమెంట్లో పాల్గొనడం జరిగిందని తెలిపారు. నాలుగు పథకాలతో పాటు 8 గోల్ మెడల్ సాధించామని తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ అనిల్ రెడ్డి, రాజేంద్ర సెన్సై, నంద మాస్టర్, సింగర్ వేలు మాస్టర్కు ధన్యవాదాలు తెలిపారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్యాయత్నం



మదనపల్లి క్రైమ్, ఆగస్టు 8, మనం న్యూస్ : కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన సోమవారం రాత్రి నిమనపల్లి మండలంలో జరిగింది. బాధితుని కుటుంబీకులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు.... మండలంలోని గుండ్లపల్లికి చెందిన రైతు వెంకటరమణ (50) కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు బాధితున్ని వెంటనే మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. అనంతరం రుయాకు వెళ్లారు. ఘటనపై నిమ్మనపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పుట్టినరోజున విద్యాసామగ్రి పంపిణీ

- అంజూరు చక్రధర్



శ్రీకాళహస్తి, ఆగస్టు 8, మనం న్యూస్: ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అంజూరు. చక్రధర్ పుట్టినరోజును పురస్కరిం చుకొని శ్రీకాళహస్తి మండలం లోని చుక్కలనిడిగిల్లు గిరిజన కాలనీలో గల ప్రాథమిక పాఠశాల లోని గిరిజన విద్యార్థి ని, విద్యార్థులకు ఉచ్చితంగా విద్యాసా మగ్రి(రాత పుస్తకా లు,డ్రా యిం గ్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు) పంపిణీ చేయడం జరిగింది. ఉపాధ్యాయురాలు శ్రీమతి పుష్ప కిరణ్, అక్కుపల్లి శేకర్,వెంకటేష్,పోలమ్మ, శరత్ కుమార్ పాల్గొన్నారు.

## విషం తాగి విద్యార్థి ఆత్మహత్యాయత్నం



మదనపల్లె క్రైమ్, ఆగస్టు 8, మనం న్యూస్ : కడుపు నొప్పి తాళలేక ఓ విద్యార్థి విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. సోమవారం రాత్రి మొలకలచెరువు మండలంలో చోటు చేసుకున్న ఘటనపై బాధితుని కుటుంబీకులు, మొలకలచెరువు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ములకలచెరువు మండలం, బురకాయలకోటకు చెందిన చిన్నారెడ్డి కుమారుడు పి వంశీ (18) గత కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో సోమవారం రాత్రి నొప్పి తీవ్రత అధికం కావడంతో తీవ్ర మనస్తాపం చెంది, జీవితంపై విరక్తి చెందిన యువకుడు టమాట చెట్లకు కొట్టడానికి తెచ్చి ఇంట్లో ఉంచిన విషం తాగి ఆత్మహత్య యత్నంకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులకు గమనించి బాధితున్ని స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం అక్కడి నుంచి మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి 108 వాహనంలో తరలించగా ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు అతనికి మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. దీంతో అతనికి ప్రాణాపాయం తప్పి కోలుకుంటున్నాడు. ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గాయత్రి తెలిపారు.

## దేశం పార్టీకి పూర్వ వైభవం తెద్దాం

- పులివర్తి సుధా రెడ్డి



చిన్నగొట్టిగల్లు, ఆగస్టు 8, మనం న్యూస్: రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ నాంది పలికి పూర్వ వైభవం తీసుకొద్దాం అని చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం పులివర్తి సుధా రెడ్డి చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాలెం మండలాల బూత్ లెవెల్ క్లస్టర్ ఇంచార్జిలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాలనలో విసిగిపోయిన ప్రజలు మార్పును కోరుకుంటున్నారని అన్నారు. తెలుగు దేశం పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అధికార పార్టీ నాయకులు అధికార అండదండలతో అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని ఆమె ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇప్పటికే కనీ వినీ ఎరగని రీతిలో దొంగ ఓట్లు, డబుల్ ఎంట్రీలు, భారీ ఎత్తున ఎన్నకల బూతులు మార్పులు చేపట్టి ఉన్నారని ఆమె ప్రభుత్వంపై విరుచుకుప డ్డారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వాటిని క్లస్టర్ ఇన్చార్జిల సహాయం తో బూత్ లెవెల్ ఆఫీసర్ కు తెలియజెప్పి అసంబద్ధంగా ఉన్న ఓట్లను తొలగించాలని ఆమె కార్యకర్తలను కోరారు. కార్యకర్తల్లారా అధైర్యప డవద్దండి రానున్న రోజులు మనవేనని తెలియజేశారు.. ప్రజల ఆశీస్సుల తో ఈసారి చంద్రగిరి నియోజకవర్గంలో దేశం పార్టీ చారిత్రాత్మకమైన విజ యాన్ని సొంతం చేసుకోబోతున్నదని ఆమె గెలుపు పై తమ ధీమాను వ్యక్తం చేశారు. అందుకోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుని వలే విరోచి తమైన పోరాటం చేయాలని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఎస్సీబీ ఇటుక బట్టీపై చర్యలు తీసుకోండి

- పుదిపట్ల వాసుల డిమాండ్



తిరుపతి రూరల్, ఆగస్టు 8, మనం న్యూస్: కాలనీల మధ్య విపరీతమైన కాలుష్యం వెదజల్లుతున్న ఎస్సీబీ ఇటుక బట్టీపై చర్యలు తీసుకోవాలని పుదిపట్ల గ్రామస్తులు కోరారు.ఆమేరకు సోమవారం పుదిపట్ల సర్పంచ్ బడి సుధాయాదవ్, వీఆర్వో, పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశారు.ఈసందర్భంగా వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లారపు శ్రీరాములు, యువజన విభాగం తిరుపతి రూరల్ మండల అధ్యక్షుడు పందేటి గోపి మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఇటుక బట్టీని ఏర్పాటు చేయడమే కాకుండ కాలుష్యం అరికట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకుండ బట్టీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పుదిపట్ల చుట్టు ఉన్న కాలనీల వాసులు ఇటుక బట్టీ నుంచి వచ్చే ధూమ్ము, ధూళీతో తీవ్ర అనారోగ్యాల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బట్టి నుంచి కాలుష్యం అరికట్టాలని నిర్వాహకులను కోరితే బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బయట పంచాయతీల నుంచి వచ్చి పుదిపట్లలో అక్రమంగా బట్టీలను నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యాలకు హాని చేస్తున్న ఎస్సీబీ బట్టిని సీజ్ చేయాలని, నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోకపోతే పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్సీపీ పుదిపట్ల అధ్యక్షుడు మల్లారపు మహేంద్ర, తేజా, హరిష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పంచాయితీ వార్డులకు నోటిఫికేషన్



రామసముద్రం ,ఆగస్టు 8, మనం న్యూస్: మండలం లో గ్రామ పంచాయతీ నందు కాళీగా ఉన్న వార్డు లకు నోటిఫికేషన్ను వె లువరించునట్లు ఎన్నికలఅధికారి ఎంపిడిఓ నారాయనస్వామి ప్రకటన లో తెలిపారు.రామసముద్రం 11వార్డు, నడింపల్లె 4వార్డు, రాగిమాకులపల్లె 1వార్డు, ఎలవానెల్లూరు 2వార్డు, నోటిఫికేషన్ వెలువరించునట్లు తెలిపారు. అందుకు సంబందించిన కాపీని ఆప్రకటన లో ఆయన విడుదల చేశారు నామినేషన్ మండలపరిషత్ కార్యాలయం నందు స్వీ కరించడం జరుగుతుంది అని అన్నారు. నామినేషన్ 9వ తేదీన ఉదయం 1030గంటలనుంచి సాయంత్రం నుంచి 5గంటలవరకు, చివరి తేది ఈనెల 10తేదీన అని తెలిపారు. పరిశీలన 11వ తేదీన నామినేషన్ లు చేసుకోవటానికి 12వ తేది అని, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ దగ్గర, నామినేషన్ల ఉపసంహరణ ఈనెల 14వ తేదిఅని, తుదిజాబితా అదే రోజు సాయంత్రం 3గంటలతర్వాత వెలువరించడం జరుగుతుందన్నారు .పోటీ జరిగితె పోలింగ్ 19వ తేదీ ఉదయం 7గంటలనుండి 1గంటవరకు ఉంటుంది అని అన్నారు.ఓట్లలెక్కింపు 19న మధ్యాహ్నం 2గంటలకు అని ఆయన పంపిన ప్రకటన లో పేర్కొన్నారు .మిగిలిన వివరాలకు మండలపరిషత్ ఆఫీస్ లో సంప్రదించాలని ఆయన కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు




మదనపల్లి క్రైమ్ , ఆగస్టు 8, మనం న్యూస్: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. కురబలకోట మండలం, కంటేవారిపల్లి వద్ద సోమవారం రాత్రి ఆటోను తప్పించబోయే క్రమంలో బైకు అదుపు తప్పి ఓ స్కూటరిస్టు తీవ్రంగా గాయప డ్డాడు. పోలీసుల కథనం మేరకు.. మదనప ల్లి మండలం కొత్తవారిపల్లెకు చెందిన గంగాధర్(48) సొంత పనిపై బైకులో కాండ్లమ డుగు క్రాస్కు బయల్దేరాడు. మార్గ మధ్యంలో, ఆటో వేగంగా రావడంతో దానిని తప్పించబోయి బైకు అదుపుతప్పి పడి తీవ్రంగా గాయపడ్డాడు. 108సిబ్బంది బాధి తున్ని స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు.

## అన్నయ్య గెలుపు కోసం.. గడప గడపలో అభ్యర్థిస్తూ

- ఎక్కడి సమస్యలకు అక్కడే పరిష్కారం చూపిస్తూ
- గడప గడపకు మీ హర్షిత్
- హారతులతో స్వాగతం పలికిన పల్లె జనం



తిరుపతి రూరల్, ఆగస్టు 8, మనం న్యూస్: ప్రతి గడపలో జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని వివరిస్తూ.. ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి పనులు చూపుతూ తన అన్నయ్య చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గెలుపు కోసం ప్రతి గడపలో అభ్యర్థిస్తున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పట్ల పల్లె జనం ఆత్మీయతను చూపిస్తూ సాదరంగా ఆహ్వానిస్తున్నారు. రామచంద్రాపురం మండలం నెన్నూరు గ్రామం, కొత్త నెన్నూరు, ఓ బలిజపల్లి గ్రామాల్లో మంగళవారం గడప గడపకు మీ హర్షిత్ రెడ్డి కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ప్రజలు హర్షిత్ రెడ్డిపై పూల వర్షం కురిపిస్తూ అడుగడుగునా హారతి పట్టి స్వాగతం పలికారు. స్థానిక సమస్యలను వివరిస్తూ తమ బాధలు పంచుకున్నారు. తన దృష్టికి తెచ్చిన సమస్యలను అక్కడి అధికారులతో చర్చించి పరిష్కార మార్గం చూపించడంతో అక్కడి జనం నుంచి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. తండ్రికి తగ్గ తనయుడుగా పేరు తెచ్చుకున్న మోహిత్ రెడ్డిని తప్పకుండా గెలిపిస్తామని మాట ఇచ్చి ఆ కుటుంబం పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. అంతకంటే ముందు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన హర్షిత్ రెడ్డి గడప గడపకు వెళ్లి తన అన్నయ్యను గెలిపించాలని అభ్యర్థించారు.

## కరుమారియమ్మకు సారె సమర్పించిన పవిత్రరెడ్డి



శ్రీకాళహస్తి, ఆగస్టు 8, మనం న్యూస్ : కొండమిట్టప్రాంతం లో వెలసిన కరుమారియమ్మ జాతర వేడుకలను ఆలయ కమిటీ సభ్యుడు యం.ఆర్ మురళి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళ హస్తి ఎమ్మెల్యే బియ్యపు మధు సూధన్ రెడ్డి కుమార్తె పవిత్ర రెడ్డి పాల్గొని అమ్మవారికి సారెను అందజేసి దర్శించుకున్నారు. అనంతరం ఆల య కమిటీ సభ్యులు ఆమెను ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజే శారు. కార్యక్రమంలో వార్డ్ ఇంఛార్జి మురళి యాదవ్, కరుమారియమ్మ భక్త బృందం పాల్గొన్నారు.

## ప్రంపంచ తల్లి పాల వారోత్సవాలలో కెడిసి విద్యార్థులు



కుప్పం, ఆగస్టు 8, మనం న్యూస్ : ప్రపంచ తల్లి పాల వారోత్సవాల ను పురస్కరించుకుని కుప్పం డిగ్రీ కళాశాల బి కాం విద్యా ర్థులు వారి కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు లో భాగంగా పైపాళ్యం గ్రామము నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం ద్వారా బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని మరియు తల్లి క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాదులను దూరం చేసుకోవచ్చని విద్యార్థులు వివరించారు ఈ కార్యక్రమానికి తమ వంతు సహకారం అందించిన అంగన్ వాడి ఉపాధ్యాయులు ధనలక్ష్మి కళాశాల ఎన్ ఎస్ ఎస్ అధికారి నగేష్కు విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు విద్యార్థులు సామాజిక సృహను కళాశాల వైస్ చైర్మన్ సాగర్ రాజ్ ,ప్రిన్సిపాల్ సుధారాణి మరియు అధ్యాపకుల బృదం తదితరులు పాల్గొన్నారు.

## ద్రావిడా విశ్వ విద్యాలయంలో కన్నడ ఉద్యమం ఉపాన్యాస కార్యక్రమం



కుప్పం, ఆగస్టు 8, మనం న్యూస్ : ద్రావిడ విశ్వవిద్యాలయం కన్నడ విభాగం ఆచార్య కె.శారద ఆధ్వర్యంలో కన్నడ దళిత ఉద్యమం మరియు సాహిత్యం'' అన్న అంశంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మైసూరు విశ్వవిద్యాలయం కన్నడ విభాగం ప్రొఫెసర్ ఎమ్.ఎస్.శేఖర్ విచ్చేసి ప్రసంగిస్తూ... కన్నడలో దళిత ఉద్యమం పుట్టుక, అభివృద్ధి గురించి ఆయన వివరించారు. తెలుగు సాహిత్యంలో ముఖ్యంగా దిగంబర కవిత్వం మరియు దళిత ఉద్యమం 1970లో కన్నడ దళిత సాహిత్యాన్ని బాగా ప్రభావితం చేసిందని అన్నారు. దళిత ఉద్యమం దళితుల ఆత్మగౌరవాన్ని సుసంపన్నం చేసిందన్నారు. ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా ఉద్యమ విధానాలు మారుతున్నాయని అన్నారు. వర్శిటీలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాలను విద్యార్థినీ విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి సూచిం చారు. ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని వర్శిటీలో ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.అనంతరం ప్రత్యేక వక్తగా విచ్చేసిన ప్రొఫెసర్ ఎమ్.ఎస్.శేఖర్ను వర్శిటీ తరపున శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య జయలలిత, డా.దుర్గాప్రవీణ్, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు మరియు పి ఆర్ ఓ దుర్గ ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఎదురు గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం



పామిడి ఆగస్ట్ 08, మనం న్యూస్: స్థానిక మండల పరిధిలోని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, గుంతకల్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శ్రీమతి నైరుతి రెడ్డి.పెమ్మాక చెన్నకేశవ రెడ్డి అధ్వర్యంలో మండలం లోని ఎదురు గ్రామపంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ జగనన్నకి మద్దతుగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరి ఆశీర్వాదం ఉండాలని ప్రతి ఒక్కరూ సమస్యలు వింటు వాటిని పరిష్కరించడమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని జనాన్ని నమ్ముకున్న వాడు జగన్ అని ఆయన మి వెంట వద్దులకు పెన్షన్ రూపంలో తల్లులకు అమ్మఒడి తో పనిని నమ్ముకున్న వారికి అందరికీ జగనన్న తోడు నీడలా ఉంటాడని శాసనసభ్యులు వై వెంకటరామిరెడ్డి అన్నారు , ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోగాతి మురళీధర్ రెడ్డి,ఆ గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, జడ్పిటిసి శోభ మధుసూదన్ రెడ్డి, గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ సునీల యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు చెన్నకేశవరెడ్డి , బొల్లు వెంకటరామిరెడ్డి వివిధ అనుబంధ సంఘాలు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కన్వీనర్ ఎర్రిస్వామి మాజీ ఎంపిటిసి ఓబులేసు అక్కాజాంపల్లి సీనియర్ నాయకులు వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, అన్ని గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, పాల్గొన్నారు.

## కేజీబీ పాఠశాలను తనిఖీ చేసిన ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి

గార్లదిన్నె ఆగస్టు 8 మనం న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక కస్తూరిబా పాఠశాల మంగళవారం ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి కస్తూర్బా పాఠశాల తనిఖీ చేశారు. అక్కడి శానిటేషన్ పరిస్థితులను భోజనం వండే పరిస్థితులను స్టోర్ రూమ్ను అన్నిటినీశున్నం గా తనిఖీ చేశారు. సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా విద్యార్థులు ఆరోగ్యరీత్యా చక్కటి మెనూద్వారా ప్రధానోపాధ్యాయులు వారి సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులకు అందరికీ రుచికరమైన ఆహారాన్ని అందించాలని కస్తూర్బా ప్రిన్సిపల్ నాగ సత్య కి తెలియజేశారు. కస్తూరిబా పాఠశాలను పరిశీలించి అక్కడ కార్యక్రమంలో పట్ల సంతప్తి వ్యక్తం చేశారు..రాష్ట్ర ఫుడ్ కమీషనర్ చైర్మన్ విజయప్రతాప్ రెడ్డి అభినందనలు తెలిపిన గార్లదిన్నె కస్తూరి బాలికల విద్యాలయంలో చదివి మెడిసిన్ సీట్ సంపాదించిన పేద విద్యార్థిని ఎం.నిఖిల గోపాలయ్య వారి కుటుంబానికి అభినందనలు తెలిపారు.

## నేటి నుంచి అగళిలో అజాద్ కా అమత్ మనభూమి మనదేశం హహోత్సవం

- ఎంపిడిఓ నరేంద్రకుమార్



మడకశిర, ఆగస్టు 08, మనం న్యూస్: నేడు బుధవారం నుంచి అగళి మండలంలో అజాద్ కా అమత్ మెత్సవం కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ నరేంద్రకుమార్ తెలిపాడు. మంగళవారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ 9న బుధవారం అగళి, ఇరిగేపల్లి, నరసంబూది, రామనపల్లి సచివాలయాలలో మండల టీమ్ ప్రత్యేక అధికారులు ఎంఆర్ఐ,డెప్యూటీ తహసీల్దార్, హౌసింగ్ ఏఇ,మండల సర్వేయర్ లు.10న గురువారం హళ్లికెర, మధుడి, ఇనగలూరు, ఎంఇఓ, ఏపిఎం, ఆర్ డబ్ల్యూ ఎస్, ఏఇలు. 11న శుక్రవారం రావుడి, కొమరేనహళ్లి, ఏపిఓ. 14న సోమవారం పి.బ్యాడగెర, ఉల్లికెర దేవరహళ్లి, మండల వ్యవసాయ అధికారి, ఇసి ఉపాధి హామీపథకం. కోడిహళ్లి, రాగేలింగనహళ్లి, ఏఇఓ, అంగన్వాడీ సూపర్వైజర్ లను మండల టీమ్ ప్రత్యేక అధికారులు సమక్షంలో శిలా పలకాన్ని దేశానికి అంకితం ఇవ్వడం, పంచ ప్రాణ ప్రతిజ్ఞ (మట్టి దీపాలతో), వసుధకు వందనం(మొక్కలు నాటుట). వీరులకు వందనం (అమరవీరుల కుటుంబ సభ్యులకు) మెత్సవం కార్యక్ర మాలను సెల్ఫీ ఫొటోలు తీసి అప్లోడ్ చేయుట వంటి కార్యక్రమా లను నిర్వహించనున్నట్లు అయన వివరిం చాడు.కావున మండలం లోని ప్రతి ఒకరు మనభూమి - మనదేశం మెత్సవ కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఎంపిడిఒ కోరాడు.

## రెండు ఫీడర్లుగా చేసి విద్యుత్ అంతరాయం తగ్గించిన మధుసూదన్ సిబ్బంది



పామిడి ఆగస్ట్ 08, మనం న్యూస్: స్థానిక మండల పరిధిలోని విద్యుత్ అంతరాయలను తగ్గించేందుకు మధుసూదన్ మరియు వారి సిబ్బంది సహకారంతో పామిడి పట్టణంలో రెండు భాగాలుగా విభజించారు. ఆయన మాట్లాడుతూ అందులో 1,పామిడి ఫిడర్ దీని కింద గుప్తా కాలనీ ,బీసీ కాలనీ, నాగిరెడ్డి కాలనీ,గాయత్రి కాలనీ, అలాగే, 2 కోట ఆంజనేయస్వామి ఫిడర్ వీటి కింద మెయిన్ బజారు.కాలనీ , దత్తాత్రేయ కాలనీ, బొడ్రాయి ఉంటాయే .ఇందులో దాదాపు ఈరెండు ఫిడర్ల వలన ఏదైనా విద్యుత్ కు అంతరాయం కలిగితే ఎప్పుడైతే విద్యుత్ సిబ్బంది కనుక్కోవడానికి పామిడి టౌన్ అంత ఎక్కడ పోయిందో అని మొత్తం తిరిగి చూడాలి అది సరిచేయడానికి సగం రోజు పట్టేది అలా కాకుండా ఇప్పుడు అరగంటలో సమస్య పరిష్కారం చూపిస్తాం అలగే మా సిబ్బంది అందరూ రత్రిం బవల్లు కాకుండా కొందరూన్న సమస్యను ఇట్టే పరిష్కరిస్తామన్నారు అలాగే ఎవ్వరికైనా ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే మేము మా సిబ్బంది 24 గంటలు ప్రజలకోసం పనిచేస్తామని ఆయన అన్నారు.

# ప్రతిష్టాత్మకంగా జిల్లా స్థాయి క్రీడలు

- జిల్లా వ్యాప్తంగా క్రీడా స్ఫూర్తిని పెంపొందించే విధంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలి




సత్యసాయి జిల్లా, ఆగస్టు 8, మనం ప్రతినిధి : జిల్లా వ్యాప్తంగా క్రీడా స్ఫూర్తిని పెంపొందించే విధంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తునహా నిర్వహించాలి అని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలోక్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ విష్ణు, డిఆర్ఓ కొండయ్య, చీఫ్ కోచ్ ఉదయ భాస్కర్, మున్సిపల్ కమిషనర్లు, మరియు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ రెండు నుంచి అత్యంత ప్రతిష్టాత్మకంగా సచివాలయ స్థాయి నుంచి జిల్లా స్థాయిలో వివిధ రకాల క్రీడ లు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.హా ఆడుదాం ఆంధ్ర కోసం మస్కట్ లోగోను ఉత్సాహం ఉన్నవారు ప్రతిపాదనలు పంపాలని,లోగో కు సంబంధించి రాష్ట్ర స్థాయి లో పరిశీలించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జాతిపిత మహాత్మా గాంధీ పుట్టిన రోజు అయిన అక్టోబర్ రెండు నుంచి 45 రోజులపాటు సచివాలయాలు, మండలాలు, నియోజకవర్గం, జిల్లాస్థాయి మరియు రాష్ట్రస్థాయిలలో వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖో ఖో, కబడీ, క్రికెట్హా క్రీడలను నిర్వహించాలని భావించింది.దీనికి సంబంధించిన మస్కట్ లోగో రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేయనున్నారు. జిల్లా నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికై రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా నగదు బహుమతులనుహా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు విస్తతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. తొలుత వార్డు గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో ఆపైన మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిల్లో క్రీడల పోటీలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ప్రధానంగా క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, ఖో, కబడ్డీ పోటీలు పురుషులు మహిళలకు వేరువేరుగా నిర్వహిస్తామన్నారు. విద్యార్థినీ విద్యార్థులు కూడా ఈ పోటీలలో పాల్గొనవచ్చన్నారు.వీలైనంత ఎక్కువమంది ప్రజలు ఈ ఆటల పోటీల్లో పాల్గొనేలా కషి చేయాలన్నారు.అధికారులందరూ భాగస్వాములై సమన్వయంతో పని చేయాల్సిన అవసరం చాలా ఉందన్నారు.ఆటల పోటీలు నిర్వహించే విషయమై గత నెల రోజులుగా కసరత్తు చేస్తున్నామని ఆటల మైదానాలు ఇప్పటికేహా గుర్తించామని ఎక్కడ ఏ ఆటల పోటీలు నిర్వహించాలోప్రణాళికనురూపొందించాలన్నారు. ఆటల పోటీలకు సంబంధించినలోగో, మస్కట్ చిహ్నాలు రూపొందించుటకు ఆసక్తి కలవారు ఎవరైనా సరే ముందుకు రావాలని ఈనెల 10వ తేదీ లోగా ఆన్లైన్లో దరఖాస్తులు పంపాలన్నారు. మొదటి, ద్వితీయ, తతీయ నగదు బహుమతులుగా 50వెలు, 30వేలు, 20 వేలు అందజేస్తామన్నారు.

### 9 నుండి 20వ తేదీ వరకు నా భూమి నా దేశం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆజాదీకా అమత్ మెత్సవ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలు, మండలాలు, పట్టణ ప్రాంతాల్లో పలు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా దేశ సంక్షేమం కోసం ప్రాణ త్యాగాలు చేసిన స్థానిక మహనీయులను, సాహసవంతులు, వీరులను స్మరించుకోవాల్సి ఉందన్నారు. పుట్టుకతో ఈ నెల పై బంధం పెంచుకున్న మనము దేశభక్తి స్ఫూర్తిని ప్రతి ఒక్కరిలో నింపాల్సి ఉందన్నారు.ఇందులో భాగంగా ఈనెల 9వ తేదీన అన్ని గ్రామాలు పట్టణాల్లో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి సందేశంతో పాటు దేశం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధులు, త్యాగధనులు, వీరులను గుర్తు చేసుకుంటూ అమత సరోవర్లు నీటి వనరుల వద్ద జ్ఞాపక శిలాఫలకాలను ఏర్పాటు చేసుకొని సెల్ఫీలను దిగి నిర్ణీత వెబ్సైట్లో అప్లోడ్ చేయాలన్నారు.ప్రతీ కార్యక్రమంలో ప్రజలందరూ మట్టిని గాని మట్టి దీపాన్ని గాని చేతిలో ఉంచుకొని పంచ ప్రాణ ప్రతిజ్ఞ చేయాలన్నారు. శిలాఫలకాల చుట్టూ మట్టి దీపాలను వెలిగించాలన్నారు. ఈనెల 10వ తేదీన పంచప్రాణ ప్రతిజ్ఞ రెండవ సెల్ఫీ తీసుకొని అప్లోడ్ చేయాలన్నారు. ఈనెల 11వ తేదీన వసుధకు వందనం పేరుతో 75 మొక్కలను నాటి ఫోటోలు అప్లోడ్ చేయాలన్నారు. ఈనెల 14వ తేదీన వీరులకు వందనం చేపట్టి మరణించిన వీరుల కుటుంబాలను, జీవించి ఉన్న వీరులను సత్కరించి ఫోటోలు అప్లోడ్ చేయాలన్నారు. ఈనెల 15వ తేదీన జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేయాలన్నారు. అనంతరం ఈనెల 16 నుండి 20వ తేదీ వరకు మండలాలు పెద్ద మున్సిపాలిటీలు కార్పొరేషన్లలో నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం పలు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామ పంచాయతీలు మండలాలకు చెందిన యువత వారి ప్రాంతాల్లోని మట్టిని కళాశాలలో తీసుకుని ఢిల్లీకి ప్రయాణమై ఈనెల 27 ,28 తేదీలలో ఢిల్లీకి చేరుకుని అక్కడ కర్తవ్యపద్ లో జరిగే ముగింపు కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు సంబంధిత శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ధ్వమా పిడి రామాంజనేయులు, డిపిఓ విజయ్ కుమార్, హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, 6 మున్సిపాలిటీల కమిషనర్లు, ఎంపీడీవోలు, జిల్లాలోని ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 13న జరిగే సమావేశాన్ని విజయవంతం చేయండి

- అఖిల కుంచిటిగ మహా మండల అధ్యక్షులు రంగ హనుమయ్య



మడకశిర, ఆగస్టు 08, మనం న్యూస్: ఇదే నెల 13న ఆదివారంజిల్లా కేంద్రమైన తుమకూరులోని కుంచశ్రీ ప్యాలెస్లో నిర్వహించే కుంచిటిగర భారీ సమావేశాన్ని విజయవంతం చేయాల్సిందిగా అఖిల కుంచిటి గర మహా మండలి అధ్యక్షులు ఎచ్.రంగహనుమయ్య తెలిపారు.బేగార్లపల్లి క్రాస్ వద్ద కుంచిటిగర సముదాయ భవనం ప్రాంగణంలో మంగళవారం మడకశిర నియోజకవర్గం కుంచిటిగర సంఘం అధ్యక్షులు అనంతరాజు అధ్యక్షతన అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్యంగా కుంచిటిగర వర్గంను ఒబిసి జాబితాలోకి చేర్పించే దిశగా భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేయడంపట్ల పలు సూచనలు,సలహాలునిస్తూ చర్చించారు.కుంచిటిగలను ఒబిసి జాబితాలోకి చేర్పించేంత వరకు అన్నివిధాలుగా సిద్ధం కావాలని,ఎలాంటి ఉద్యమాలు,పోరాటలకునైనా సిద్ధంగా ఉండాలని ముక్త కంఠం తో నినాదించారు.13న తుమకూరులో తలపెట్టిన ఒబిసి సమావేశానికి మడకశిర నియోజకవర్గంలోని సంఘం నిర్వాహకులు,కుంచిటిగర నాయకులు,సంఘం కార్యవర్గ సభ్యులు, కుల బాంధవులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేద్దామని అధ్యక్షుడు కోరాడు.ఈ సమావేశానికి ముఖ్య అథితిగా హాజరైన రంగ హనుమయ్య,వారి పదాదికారులకు సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి,పూలమాలలువేసి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో జాయింట్ సెక్రటరీ చౌడప్ప,ట్రెజరర్ రంగనాథ్,విశేష గౌరవ అధ్యక్షుడు ఉగ్రప్ప,గౌరవ మాజీ అధ్యక్షుడు హలుకూరు కాంతారాజు,విశేష అథితి అధ్యక్షుడు నాగరాజు, డైరెక్టర్లు రాజు,మల్లికార్జున, లోకేష్, లక్ష్మీనారాయణ, సి.సి.గిరి బి.కాంతరాజు, మాజీ డైరెక్టర్లు ఉగ్రనరసింహ, వరదరాజు, కదిరేపల్లి సర్పంచ్ నరసింహమూర్తి,నాయకులు బి.రాయాపురం నరసే గౌడ్, పుట్టలింగప్ప, కదిరేపల్లి నరసింహమూర్తి తదితరులు, మడకశిర తాలూకా కుంచిటిగ కులభాంధవులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వెంటనే నాటక రంగం శిక్షకులను నియమించాలి



బళ్ళారి, ఆగస్టు 08, మనం ప్రతినిధి: రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం, నాటక రంగం కోర్సుల్లో డిగ్రీ పీజీలు ముగించిన యువకులకు ఉద్యోగ అవకాశం కల్పించేందుకు, ప్రభుత్వ ఉన్నత, కళాశాలలో రంగ శిక్షణ ఉపన్యాసకులను నియమించాలని, కళ్యాణ కర్ణాటక నాటక రంగం శిక్షణ కోర్సులు ముగించిన యువకులుడిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు, కే.హేమేశ్వర మంగళవారం పక్క టెల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నో వ్యాప్రయాసంతో రాష్ట్రంలోని యువకులు నాటక రంగంపై ఉన్న ఆసక్తితో, తమకు తమ భవిష్యత్తు ఉంటుందన్న ఆశతో డిగ్రీలు, పీజీలు, సాంస్కతిక విభాగంలో ముగించారన్నారు. సంవత్సరాలు గడిచిన తమకు ఉద్యోగాలు రాకపోవడంతో జీవనం సాగించడం ఎలా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతుందని, అలాగే సాంస్కతిక రంగం ప్రోత్సాహం కోసం, విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది కావున, నాటక రంగాన్ని ప్రతి విద్యాలయాలలో విద్యాసంస్థలలో ఫైన్ ఆర్ట్స్ టీచర్లను నియమించాలన్నారు. తమకు ఉద్యోగం కల్పించడమే కాకుండా భవిష్యత్తులో నాటక రంగాన్ని ప్రాణం పోసేందుకు ఈ ప్రయత్నం ఫలిస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో, డాక్టర్ అన్నాజీ కష్ణారెడ్డి, ఆర్పి మంజునాథ్, శంకర్ మెత్రి, హు లుగయ్య, అడవి స్వామి నాగరాజు ప్రవీణ మీరాబాయి వీరేశ పులిగప్ప మల్లికార్జున్ గౌడ ఈ శ ప్ప తదితరులు పాల్గొన్నారు.

## బళ్లారిలో కిష్కింద విశ్వవిద్యాలయం ప్రారంభం

- ఉప కులపతిగా, డాక్టర్ యశ్వంత్ భూపాల్




బళ్లారి, ఆగస్టు 08, మనం ప్రతినిధి: బళ్ళారి నగరంలో నూతనంగా కిష్కింద విశ్వవిద్యాలయం సేవలు ప్రస్తుత విద్యా సంవత్సరం నుండి ప్రారంభిస్తున్నట్లు, నూతన కులపతిగా ఎంపికైన డాక్టర్ యశ్వంత్ భూపాల్ పేర్కొన్నారు. 1981లో అత్యంత వెనుకబడి ప్రాంతంగా ఉన్న బళ్లారిలో మాజీ మంత్రి,తమమాతమూర్తి, శ్రీమతి బసవ రాజేశ్వరి ఆశయం కోసం తుంగభద్ర ఎడ్యుకేషనల్ అండ్ హెల్త్ సర్వీసెస్ ( టీ హెచ్ ఎంఎస్ ) ట్రస్ట్ నేతత్వంలో ప్రారంభమైన విద్యా సేవలు అంచలంచలుగా డిప్లమా డిగ్రీ ఇంజనీరింగ్ లాంటి విద్యాలయాలను ప్రారంభించే స్థాయికి ఎదిగింది అన్నారు. ప్రస్తుతం తమ ట్రస్ట్ నేతత్వంలో బళ్లారి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్,సంజయ్ గాంధీ పాలిటెక్నిక్, బళ్లారి ప్రైవేట్ ఐటిఐ, బి పి ఎస్ సి స్కూల్ అండ్ కాలేజ్, బళ్లారి బిజినెస్ కాలేజ్, బిపి ఎస్ సి పి యు కాలేజ్ లాంటి విద్యాసంస్థలు ఏర్పాటు చేశామన్నారు. తాము దరఖాస్తు చేసుకున్న విశ్వవిద్యాలయం నిర్వహించేందుకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతి ఇవ్వడంతో పాటు యూజుసీ కూడా మంజూరు చేసింది అన్నారు. కిష్కింద విశ్వవిద్యాలయం ప్రస్తుత విద్యా సంవత్సరం నుండి సేవలు ప్రారంభిస్తుందని తాత్కాలికంగా నగర శివారులోని సిరిగుప్ప రోడ్డు సిందిగేరి గ్రామం వద్ద, ప్రమా ట్రస్ట్ కు గల 50 ఎకరాల స్థలంలో వర్సిటీ నిర్మాణం ప్రారంభం అవుతుందన్నారు. రెండు సంవత్సరాలలో దాదాపు 100 కోట్ల వ్యయంతో వర్సిటీకి కావలసిన అన్ని హంగులతో రూపొందిస్తామన్నారు. ప్రస్తుత సంవత్సరంలో ఇంజనీరింగ్ కోర్సులతోపాటు, బిటెక్ కంప్యూటర్ సైన్స్, ఈ అండ్ సి, బీటెక్ ఎలక్ట్రికల్స్, ఇలాంటి కోర్సులతోపాటు బీసీ ఏ, మాస్టర్ డిగ్రీ ఎంబీఏ ఎంసీఏ కోర్సులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్,మహిపాల్, ట్రస్టీలు పథ్వీరాజ్ భూపాల్, డాక్టర్ ఎస్ జె వి భరత్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, అమరేశయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ కొల్లాపురదమ్మ ఆలయ శిఖరం నిర్మాణానికి రూ.15 వేలు విరాళం

- సమాజసేవకుడు హలుకూరు కాంతారాజు

అమరాపురం, ఆగస్ట్ 08, మనం న్యూస్: అమరాపురం మండలం, తమ్మ డేపల్లి పంచా యతీ, గౌడనకుంట గ్రామ లో వెలసిన శ్రీ కొల్లాపురదమ్మ దేవాలయం శిఖరం నిర్మాణం నకు తనవంతు బాధ్యతగా స మాజ సేవకుడు, కుంచిటి వ క్కలిగ సముదాయ%శీ% నాయకుడు, వైసిపి నేత హలుకూరు కాంతారాజు రూ 15 వేలు విరాళం అందించిన్నట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ గౌడణకుంట గ్రామంలో శ్రీ కొల్లాపురధమ్మ దేవాలయంనకు కొత్తగా నిర్మిస్తు న్న శిఖరం నిర్మాణంనకు కాంతరాజును అభ్యర్థించగా వెం టనే స్పందించిన అయన రూ 15 వేలు విరాళం అందించారని అం దుకు గ్రామం తరపున ఆయనకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేసి నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంచిటివక్కలిగ సముదాయం నాయకులు, ఎచ్ ఆర్ కే సైన్యం యువకులు పాల్గొన్నారు.

## గౌడణకుంటలో ప్రారంభమైన కుంచిటిగవక్కలిగ సభ్యత్వ నమోదు



అమరాపురం,ఆగస్టు 08, మనం న్యూస్: అమరాపురం మండలం,తమ్మడేపల్లి పంచాయతీ, గౌడణకుంట గ్రామంలో సోమవారం కుంచిటి వక్కలిగ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు అధ్యక్షుడు అనంతరాజు తెలిపాడు. తొలిరోజు 81మంది సభ్యత్వం తీసుకొన్నారు. కుంచిటిగ సముదాయ భవనం నిర్మాణం కోసం సభ్యత్వంతో పాటు వీరక్యాతరాయ రూ 20,000, ఎస్..నాగేశ్వర రూ 50,000, నాగరాజు రూ 5000, చిక్కహనుమంతప్ప రూ 15,000, వింధ్య రూ 10,000, కెంచమ్మ రూ 3000, రామేలింగప్ప రూ 5000, వీరక్యాతరాయ రూ 5000, ఈరలింగప్ప రూ 15,000, వీరక్యాతరాయ రూ 10,000, నాగభూషణ రూ 5000, ఈరన్న రూ 5000,ఎస్కే ఈరన్న రూ 5000,ఎచ్. వీరక్యాతప్ప రూ 5000, కే. నాగరాజు రూ 5000, పవన్ కుమార్ రూ 5000, యంజారప్ప రూ 5000,విరాళంగా ప్రకటించారు.సభ్యత్వంతో పాటు విరాళం ప్రకటించిన ప్రతి ఒక్కరికి సంఘం తరపున అధ్యక్షుడు ధన్యవాదములు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో విశేష అధ్యక్షుడు ఉగ్రప్ప,మాజీ అధ్యక్షుడు హలుకూరు కాంతరాజు,డైరెక్టర్లు సిసి గిరి బి.కాంతారాజు, రామలింగప్ప, గునేహళ్లి ఉమేష్, మాజీ డైరెక్టర్ ఉగ్రనరసింహ, కుంచిటివక్కలిగా కార్పొరేషన్ డైరెక్టర్ వీరక్యాతప్ప. నియోజకవర్గంలోని పలువురు కుంచిటిగ వక్కలిగ సోదరులు, సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సహకరించిన గౌడనకుంట గ్రామ కుంచిటిగ కులభాంధవులు పాల్గొన్నారు.

## ప్రపంచ గిరిజన ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయండి

- వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రవికుమార్ నాయక్

గార్లదిన్నె ఆగస్టు 8, మనం న్యూస్: నేడు గిరిజన జిల్లా అధికారి మరియు జిల్లా కలెక్టర్ అలాగే జిల్లా ఎస్పీ వారి ఆధ్వర్యంలో జరగబోయే ప్రపంచ గిరిజన ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయాలని రవికుమార్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి గిరిజనులకు ఇది ఒక పండగ వాతావరణం ఆగస్టు 9 అనగానే దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటారు అలాగే మన అనంతపురం సాయి నగర్ ఏడవ క్రాస్ అంబేద్కర్ భవన్ నందు గిరిజన జిల్లా అధికారి అన్నదొర ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రపంచ గిరిజన ఆదివాసి దినోత్సవానికి జిల్లా నలుమూలల నుండి గిరిజనులు గిరిజన ప్రజా ప్రతినిధులు సంఘ నాయకులు వేలాదిగా తరలివచ్చి సభను జయప్రదం చేయాలని ఎం రవి కుమార్ నాయక్ కోరారు.

## వైయస్సార్ బీమా అందజేత

పామిడి, ఆగస్ట్ 08, మనం న్యూస్: స్థానిక మండల పరిదిలోని కొండాపురం గ్రామంలో బుడగ జంగాల జమ్మన్న అనే వ్యక్తి నిన్నటి రోజున మతి చెందాడు .నియోజక వర్గ ఎమ్మెల్యే వైవీఆర్ ఆదేశాల మేరకు వైఎస్ఆర్ సీపీ నాయకుడు యం.సునీల్ కుమార్ రెడ్డి సూచన మేరకు వైఎస్సార్ బీమాలో భాగంగా తలవలకట్ట (పి.కొండాపురం) సచివాలయం పరిధిలో తాటికొండ జమ్మన్న మరణించిన వెంటనే వారి కుటుంబ సభ్యులకు వైయస్సార్ బీమా తక్షణ సాయంగా ఈ రోజు నాడు అతను భార్య నామిని అయిన టి.లక్ష్మీకి 10,000/- అందించడం జరిగింది. మరియు కొండాపురం వైఎస్ఆర్ సిపి నాయకుడు యం. సునీల్ కుమార్ రెడ్డి. నిరుపేద కుటుంబానికి 10,000 ఆర్థిక సాయం అందించినారు. ఈ కార్యక్రమం లో సచివాలయం అడ్మిన్ సురేంద్ర, వెల్ఫేర్ ఆంజనేయులు ,ఫస్ట్ వార్డ్ ఇంచార్జ్ మునగల రంగనాయకులు. రెండో వార్డ్ ఆటో సత్య, జమ్మన్న. పెద్ద ఎల్లయ్య. లక్ష్మన్న. వాలంటీర్స్. గ్రామ పెద్దలు, ప్రజలు. పాల్గొన్నారు.

# గార్లదిన్నెలో ఫుడ్ కమిటీ చైర్మన్ సుడిగాలి పర్యటన

- మెనూ పాటించకపోతే ప్రశ్నించండి..?
- భోజనం సరిగ్గా లేకపోయినా, గుడ్లు ఇవ్వకపోయినా ఫిర్యాదు చేయండి
- 9490551117 నెంబర్కు ఫొటోస్ వీడియోస్ పంపితే చర్యలు తీసుకుంటాం... ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాపరెడ్డి
- కేజీబీవీ, ఆదర్శ పాఠశాల అంగన్వాడీలను తనిఖీ ? విద్యార్థులతో ముఖాముఖి ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్
- విద్యార్థులకు పోష్టికాహారంపై ఆరా
- ఫుడ్ కమిషనర్ రాకతో అధికారుల అలర్ట్





గార్లదిన్నె, ఆగస్టు 8, మనంన్యూస్: విద్యార్థులు ప్రశ్నించడం అలవర్చుకోవాలి ఎక్కడ తప్పు జరిగిన ప్రశ్నించాలి హాస్టల్లో మెనూ పాటించకపోయినా పాఠశాలలో మధ్యాహ్న భోజనం సరిగా లేకపోయినా తప్పక ప్రశ్నించండి మెనూ ప్రకారం భోజనం పొందడం తక్కువ గుర్తించండి ఎక్కడైనా మెనూ ప్రకారం భోజనం వడ్డించకపోయినా నాణ్యత సరిగా లేకపోయినా వీడియో తీసి నా నెంబర్ 9490551117కు వాట్సప్ చేయండి తప్పక చర్యలు తీసుకుంటా అని ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి విద్యార్థులకు తెలియజేశారు. మంగళవారం మండలకేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, ఆదర్శ పాఠశాల, అంగనవాడి కేంద్రం, చౌక ధాన్యపు దుకాణాలును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కస్తూర్బా బాలికల విద్యాలయానికి వెళ్లి కూరగాయలు గుడ్లు నాణ్యతను పరిశీలించారు పిల్లలందరికీ నాణ్యమైన భోజనం అందించాలని కస్తూర్బా ప్రిన్సిపల్ నాగసత్యను ఆదేశించారు. అలాగే ఆదర్శ పాఠశాలలోని విద్యార్థులతో ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ.మెనూ ప్రకారం నాణ్యమైన రుచికరమైన భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

ప్రతిరోజు చిక్కి గుడ్డు ఇస్తున్నారా అని విద్యార్థుల్ని అడిగారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో పా ఠశాల ఉందని ప్రభుత్వం మీ కోసం ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు చేసి కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని అందుకు ప్రతిఫలంగా కష్టపడి చద వాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో సాయి రాం, జిసిఓ శ్రావణి, తాసిల్దార్ ఉషారాణి, ఎంఈఓలు తారక చంద్రనాయక్, వెంకటరమణ నాయక్, కస్తూర్బా ప్రి న్సిపల్ నాగసత్య, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సాకే సతీ ష్, ఆర్ ఐ లహ రిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భవనాలు సెప్టెంబర్‌కల్లా పూర్తి చేయాలి

- జిల్లా జాయింట్ కలెక్టర్



శాంతిపురం, ఆగస్టు 8, మనం న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు, జగనన్న పాల వెల్లువ,గృహ నిర్మాణం, ఓటి ఎస్,నాభుమి - నాదేశం పై పంచాయతీ కార్యదర్శి ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు సెప్టెంబర్ 15 కల్లా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారులు,డిజిటల్ అసిస్టెంట్లు, వి ఆర్ ఓలు, కాంట్రాక్టర్లు తో సమీక్ష సమావేశము నిర్వహించారు.ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న గ్రామ సచివాలయ భవనాలు,రైతు భరోషా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ లు,డిజిటల్ లైబ్రరీలు భవనాలు సెప్టెంబర్ 15 నాటి పూర్తి చేసి 30 కల్లా సంబందితా వారికి అందజేయాలని ఆదేశించారు. గ్రామ సచివాలయంలో పరిధిలో అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, ఈ భవనాలను వేగవంతంగా పనులను పూర్తి చేయాలని అన్నారు. బిల్లులకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్ లో లేకుండ అప్లోడ్ చేయాలనన్నారు. మండలం లో ప్రస్తుతం వివిధ దశలలో భవనాలు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, వీటిని వెంటనే వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. జగనన్న పాలవెల్లుకు సంబంధించి వీఆర్వోలు వలంటర్లు సమన్వయం తో రిజిస్ట్రేషన్ లు పూర్తి చేయాలని ఆదేశించారు. నవరత్నాలు పెదలందరికి ఇళ్లు పథకం ద్వారా ఇళ్లకు అర్హులైన పెదలందరికి ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని,లబ్ధిదారులు గృహాలు నిర్మించు కొనేల గృహ నిర్మాణం సంస్థ అధికారులు,సచివాలయ సిబ్బంది అందురు సమన్వయం చేసుకొని లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా లబ్ధిదారులకు అవగాహన చేయాలని ఆదేశించారు. అదేవిదంగా ఓటిఎస్ పెండింగ్ లో ఉన్న వాటిని కూడా శనివారం నాటికి పూర్తి చేయాలని సంబందితా అధికారులని ఆదేశించారు. నా భూమి - నాదేశం కార్యక్రమానికి సంబంధించి 9 న మండలం లోని పంచాయతీ నందు ర్యాలీ గా వెళ్లి శిలాఫలకం దగ్గరకు వెళ్లి సెల్ఫీ దిగిన ఫొటోలు అప్లోడు చేయాలని, 10 న అన్ని గ్రామాల నందు ప్రతిజ్ఞ చేయాలి, 11న ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో 75 మొక్కలు నాటలి, కొద్దిగా మట్టిని తీసుకొచ్చి మండల స్థాయి లో శీల పలకం వద్ద ఉంచాలి, 14 న వీరులకు వందనం, ద్వారా సన్మానం చేయాలని,15 న జెండా వందనం చేయాలి, 16 న మండల స్థాయి లో సమావేశము జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలు మండలం లోని రోజుకు 5 గ్రామాలలో చేయాలని సంబందితా అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో పశు సంవర్ధక శాఖ జెడి.ప్రభాకర్, గృహ నిర్మాణ సంస్థ డీఈ వెంకటేశ్వర్రావు, ఏఈ. సత్యనారాయణ, తహశీల్దార్ నరసింహులు, ఎంపిడిఓ. హేమమాలిని, పంచాయతీ సెక్రటరీ లు,వి ఆర్ ఓలు. డిజిటల్ అసిస్టెంట్లు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశంలో సమస్యలు వెల్లువ

- ఎంపీపీ మావిలి రెడ్డి హేమేంద్ర కుమార్ రెడ్డి



చంద్రగిరి, ఆగస్టు 8, మనం న్యూస్ : ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహకారంతో తుడా నిధులతో మండల గ్రామాభివృద్ధి జరిగిందని ఎంపీపీ మావిలి రెడ్డి హేమేంద్ర కుమార్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో రమేష్ బాబు ఆధ్వర్యంలో ఎంపీపీ మావిలి రెడ్డి హేమేంద్ర కుమార్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో జడ్పిటిసి చిల్లకూరు యుగంధర్ రెడ్డి, నరశింగాపురం రైతు సహకార సేవా సంఘం చైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, తహశీల్దార్ శిరీష ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో అధికారులపై ప్రజాప్రతినిధులు సమస్యలు వెల్లువెత్తారు. ఎంఈఓ శ్రీవరం లలిత కుమారి పై ఎంపీటీసీ రాజయ్య మాట్లాడుతూ పాఠశాల నిర్వహణ, నాడు నేడు పనులపై పర్యవేక్షణ కరువైందని, ఉపాధ్యాయులను ఇబ్బంది పెడుతున్నారు. ఎంఈఓ పలుమార్లు ఫిర్యాదులు చేసిన, తన విధులు నిర్వహించడం లేదని, మండల సర్వ సభ సమావేశంలో ఎంఈఓ పై ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ గతంలో టౌన్ సర్వీసులు ఉన్నాయి. ప్రస్తుతం టౌన్ సర్వీసులు లేవని, బైపాస్ మీదుగా వెళుతున్నాయి. చంద్రగిరి టౌన్ లోపల మీదుగా నడిస్తే చంద్రగిరి ప్రయాణికులకు అనుకూలంగా ఉంటుందని ఎంపీటీసీ బుల్లెట్ చంద్రమౌళి అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భవతులకు బాలింతలకు అందించాల్సిన పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేయలేదని, అదేవిధంగా ఇందిరమ్మ కాలనీలో అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని వెల్లడించారు. రెవెన్యూ శాఖలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని, వాటిని పరిష్కార దిశగా సహకరించాలని, సచివాలయ సిబ్బంది కొందరు విధులకు హాజరు కావడం లేదని మల్లం చంద్రమౌళి రెడ్డి అన్నారు ఎంపీడీవో రమేష్ బాబు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన మోరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమం ప్రతి పంచాయతీలో కార్యక్రమం నిర్వహించాలని సర్పంచులు కు సూచించారు. ఎంపీపీ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహకారంతో చంద్రగిరి మండలానికి తుడా నిధులతో గ్రామాభివృద్ధి చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డిఓ శశిరేఖ, ఆర్ఐ అమృత, ఎంఈఓ శ్రీ వరం లలిత కుమారి, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైద్యా, విద్య, విద్యుత్, ఇరిగేషన్, ఆర్టీసీ, రోడ్డు రవాణా పోలీసు, రెవెన్యూ, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

## గ్రేట్ స్వచ్ఛంద సేవ సంస్థలు పాఠశాల విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ



బంగారం పాలెం, ఆగస్టు 8, మనం న్యూస్ : బంగారుపాళ్యం రాజావీధి లోని మీూ ప్రభుత్వ పాఠశాలలో బంగారుపాళ్యం గ్రేడ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలోని బాలికలకు గ్రేడ్స్ సంస్థ శేషాద్రి గారు ఓటిఎఫ్ వారి సహకారంతో విద్యా సామగ్రి పాడ్స్, పెన్స్, పెన్సిల్స్, జామెంట్రీ బాక్స్ లు, మెండర్స్, కాఫీ రైటింగ్ తెలుగు, ఇంగ్లీష్ నోటుబుక్స్, ఫ్లాగ్స్, స్కేల్స్, మొదలగు విద్య సామగ్రి ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మాజీ సర్పంచ్ కృష్ణ మూర్తి హాజరై గ్రేడ్స్ సంస్థ బంగారుపాళ్యంలో గత 15 సంవత్సరాలుగా ఎన్నో సేవ కార్యక్రమాలు చేయడూ జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం ఎంఈఓ-2 రమేష్ బాబు హాజరై గ్రేడ్స్ సంస్థ విద్యార్థులకు విద్య సామాగ్రి ఉచితంగా ఇవ్వడం విద్యార్థులను ప్రోచహించి వారి అవసరాలను గుర్తించి వారికి సహాయం చేయడం చాలా మంచిది అన్నారు. పాఠశాల ప్రాధానోపాధ్యాయులు దనుంజయరాజు మాట్లాడుతూ గ్రేడ్స్ సంస్థ అధ్యచులు శేషాద్రి గారు గత 20 సంవత్సరలుగా సేవకార్యక్రమాలు చేస్తు మా పాఠశాలకు ఎంతో సహాయం చేయడం జరిగిదన్నారు. విద్యార్థులకు ఈరోజు పాఠశాలలు బుచ్చిత విద్యాశామాగ్రి ఇస్తూ విద్యార్థులకు ఆట పాటలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లీలావతి , వనజకుమారి, ఉషా మేడం, శేఖర్, అహమ్మద్ బాషా , నవీన్ కుమార్ ,ఎ రామకృష్ణ , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు, గ్రేడ్స్ సిబ్బంది ముజేహిద్, కుప్పరాజు పాల్గొన్నారు.

## ఆడికృత్తిక ఉత్సవానికి సర్వం సిద్ధం



శ్రీకాళహస్తి, ఆగస్టు 8, మనం న్యూస్ : శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ కుమారస్వామి ఆలయ ఆడి కృత్తిక మహోత్సవానికి సర్వం సిద్ధశీ చేశారు. విజ్ఞానగిరిపై వెలసిన శ్రీ కుమారస్వామి ని బుధవారం ఆడికృత్తిక సందర్భంగా సుమారు 50 వేల మంది భక్తులు దర్శించుకోనున్నట్లుగా ఆలయ అధికారులు అంచినా వేశారు. అందుకు తగ్గట్లుగా పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పాలక మండల సభ్యులు. ఆలయ ఈవో సాగర్ బాబు ఏర్పాట్లను చేశారు. ప్రత్యేక క్యూ లైన్ లను ఏర్పాటు చేశారు. నారద పుష్కరణిలో తల నీలాలు సమర్పించేందుకు. స్నాన ఘట్టాలకు ఏర్పాట్లు చేశారు. వత్సవం సందర్భంగా బైపాస్ మీదుగా మళ్ళించారు.. 150 మంది పోలీస్ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు డేస్పి భీమ్రావు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శన ఏర్పాట్లు చేపట్టినట్లు పాలకమండలి చైర్మన్ అంజూర్ తారక శ్రీనివాసులు తెలిపారు. వేడుకగా భరణి ఉత్సవం శ్రీ కుమారస్వామి ఆడికృత్తిక ఉత్సవాలలో భాగంగా మంగళవారం భరణి ఉత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. స్వామివారికి పూజలు అలంకరణలు చేపట్టారు. శ్రీ కుమారస్వామిని ర్యాలీ వాహనంపై అధిష్టింపజేసి పురవీధుల్లో ఊరేగింపు చేశారు. కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పాలకమండలి సభ్యులు. ఆలయ ఈవో సాగర్ బాబు ఏఈఓ లోకేష్ రెడ్డి. ఏఇ వేణుగోపాల్. ఇది ఆలయ అధికారులు పాల్గొన్నారు.ఫైల్5, యాళి వాహనం పై పుర విధుల్లో విహారిస్తున్న శ్రీ కుమారస్వామిూఫైల్6, శ్రీ కుమారస్వామి పుర విహారం లో పాల్గొన్న ట్రస్ట్ బోర్డు చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, పాలక మండలి సభ్యులు, ఈఓ సాగర్ బాబు

## 'జనరల్' బాడీ సమావేశం

- అరుపులు కేకలు లేవు
- అలాగని చప్పగానూ లేదు
- సమస్యలపై సుదీర్ఘ చర్చ

చిలమత్తూరు, ఆగస్టు 8, మనం న్యూస్ : చిలమత్తూరు మండల సర్వ సభ్య సమావేశం. ఎప్పుడు జరిగినా ఏదో ఒక సంచలనం. మం డల జనరల్ బాడీ ఏర్పడినప్పటినుంచి ఇదే తంతు. కానీ ఈ సారి పూర్తి భిన్నంగా సాగింది. మండలపరిషత్ కార్యాలయంలో మంగళవా రం జరిగిన సర్వసభ్య సమావేశం పలు సమస్యలు చర్చించేదుకు వే దికయింది. ఎంపీపీ పురుషోత్తమరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశం లో సమస్యలపై విస్తతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లుడుతూ ఫైనాన్స్ కమిషన్ నుంచి మండలానికి 66 లక్షల రూ పాయలు విడుదలయ్యాయని అన్నారు. ఇక నుంచి గ్రామాల్లో డ్రైనేజీ నిర్మాణాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందని సూచించారు. ఎం పీటీసీలు, సర్పంచులు, ప్రత్యేక ఆహ్వానితులు గ్రామాల్లో ఉన్న పలు సమస్యలపై ప్రశ్నించారు. 104 వాహనం చాలా గ్రామాలకు రావడం లేదని ఎంపీటీసీ మంజునాథ్ రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్పత్రికి భవనము కోసం సర్పంచ్ మురళీ మరో సారి విన్నవించారు. బీసీ లకు స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని దేమకేతేపల్లి సర్పంచ్ కోరా రు. 1బి లు లాక్ పడుతున్నాయనీ, రైతులు రెన్యూవల్ చేయడానికి ఇబ్బంది పడుతున్నారని పల్లగలపల్లి సర్పంచ్ జయశంకర్ రెడ్డి చెప్పా రు. చిన్నన్నపల్లి-చామలపల్లి రోడ్డు వేయాలని ఎంపీటీసీ రఘు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నరేష్ కష్ణ, తహశీల్దార్ నాగరాజు, ఎమ్ఈఓ 1 పద్మప్రియ, ఎమ్ఈఓ 2 సాల్మన్ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు, డాక్టర్ రామకష్ణ, ఏఎస్ఐ, హౌసింగ్ అధికారులు పంచా యతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

## తెట్టు గ్రామ అభివృద్ధికి ఐసీఐసీఐ ఫౌండేషన్ చేయూత

- జోనల్ హెడ్ రాకేష్ కుమార్





కురబలకోట, ఆగస్టు 8, మనం న్యూస్ : ఐసీఐసీఐ పౌండేషన్ ద్వారా కురబలకోట మండలంలోని తెట్టు గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయనున్నట్లు ఆ బ్యాంకు ఫౌండేషన్ ఏపీ, తెలంగాణ జోనల్ హెడ్ రాకేష్ కుమార్ నాయక్ తెలిపారు. మంగళవారం తెట్టు గ్రామ సర్పంచ్ నులక మనోహర్ రెడ్డి అద్యక్షతన గ్రామస్థులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాటర్ షెడ్ తరహాలో గ్రామంలో వివిధ సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. తద్వారా జీవన ప్రమాణాల మెరుగుకు కూడా చర్యలు తీసుకుంటామన్నారు. పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణ, ఆర్థిక చేయూత, ఆరోగ్య సంరక్షణ, మహిళా సాధికారిత ఇతర సామాజిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. జీవనోపాధి మెరుగుకు కూడా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఇందుకు తగిన శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామన్నారు. రూ.2 కోట్లకు పైగా వ్యయంతో వివిధ కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ ఫౌండేషన్ దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనే కాకుండా కేంద్ర పాలిత ప్రాంతాల్లో కూడా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. రాష్ట్ర హెడ్ శిరీషా, డీఓ రామాంజనేయ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కొరివి జగన్నాధ రెడ్డి. ఎపీడీ మధు, మాజీ ఉప సర్పంచ్ నారాయణ, విండో డైరెక్టర్ శ్రీనివాసులు, కార్యదర్శి నవాజ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలసిన పొగాకు రామచంద్ర



అనంతపురం, ఆగష్టు 08, మనంన్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బీసీల పక్షపాతి అని బడుగు, బలహీన వరాలకు పదవులు, రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో ఆయన చూ పించే చొరవ అందుకు నిదర్శనమని రాష్ట్ర మంత్రివర్యులు, ఉమ్మడి అణంతపురం జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం విజయవాడ సచివాలయంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని రాష్ట్ర వాల్మీకి/ బోయ కార్పొరే షన్ చైర్మన్ పొగాకు రామచంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పొగాకు రామచంద్ర పుష్పగుచ్చం అందించి ఘనంగా సత్కరించారు. మంత్రి మాట్లాడు తూ రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీలకు అందిస్తున్న పథకాలను విస్తతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కషి చేయాలని సూచించారు. బీసీలు వెను కబడ్డ వారు కాదని వైఎస్ఆర్సీపికి వెన్నుముక లాంటివారని ఈ విష యాన్ని సీఎం జగన్ నిరూపిస్తున్నారన్నారు. రాష్ట్రంలో బీసీలకు ద క్కుతున్న ఆదరణ దేశంలో ఎక్కడా దక్కడం లేదని బీసీ ముఖ్య మంత్రులు పాలించే రాష్ట్రాల్లో సైతం దక్కని ప్రాధాన్యత మన రా ష్ట్రంలో దక్కుతోందని తెలిపారు. వాల్మీకి/ బోయల సమస్యల పరి ష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రానున్న ఎన్ని కల్లో వైఎస్ఆర్సిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, ఉమ్మడి అనం తపురం జిల్లాలోని అన్ని గ్రామాల్లో పర్య టించి వాల్మీకులను వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులయ్యేలా కషి చేయాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పొగాకు రామచంద్ర కు సూచించారు. పొ గాకు రామచంద్ర వెంట వైఎస్ఆ ర్ సిపి నాయకులు దిలీప్ రెడ్డి, కర్రా సంజీవరెడ్డి, పాదయాత్ర నటేష్ తదితరులు ఉన్నారు.

## 'నా భూమి - నా దేశం' విజయవంతం చేద్దాం

- నేటి నుండి జిల్లాలో పలు కార్యక్రమాలు
- ఇంచార్జ్ కలెక్టర్



తిరుపతిటౌన్, ఆగష్టు 8, మనం న్యూస్: ఈ ఏడాది అమృత్ మ హోత్సవ్ - 2047 సూక్తిలో భాగంగా నాభూమి - నాదేశంఖనేల త ల్లికి నమస్కారం వీరులకు వందనం కార్యక్రమాలు ఘ నంగా నిర్వ హిం చాలని, ఈ నెల 9 న జిల్లా స్థాయిలో వడమాల పేట మండలం టి.సి. అగ్రహారంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆ.ర్.కె. రోజా నాభూ మి - నాదేశం' ప్రారంభించనున్నారని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఆజాదీ కా అమృత్ మ హోత్సవంలో భాగంగా గత ఏడాది హర్ గర్ తిరంగా కార్యక్ర మాలు ఘనంగా నిర్వహించామ ని, ఈ ఏడాది కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల ఆదేశాల మేరకు అమ ృత్ మహోత్సవ్ -2047 సూక్తి లో భాగంగా నాభూమి - నాదే శం, నేల తల్లికి నమస్కారం, వీరుల కు వందనం కార్యక్రమాలు నిర్వహణ, వసుధకు వందనం కార్యక్ర మలో ప్రతి పంచాయితీలో దీర్ఘకాలము వుండే మొక్కలు కనీసం 75 వంతున నాటడం , స్వ తంత్ర సమరయోధులను, వారి కుటుంబా లను, కేంద్ర రాష్ట్ర పోలి స్ దళాలను స్థానిక సంప్రదా యంతో సత్కరిం చడం , శిలా పలకాల ఏర్పాటు పంచప్రాణ్ ప్రతిజ్ఞ సేల్ఫీలు వంటివి ఆగష్టు 9 నుండి 15 వరకు, 16 నుండి 20 అసెంబ్లీ నియోజక వ ర్గ స్థాయి లో, 20 నుండి 25 వరకు రాష్ట్ర స్థాయిలో ఉత్సవాల కా ర్యక్రమాలు నిర్వహణ, 30న డిల్లీ కర్తవ్యపథ్ లో ముగింపు వంటి కార్యక్రమాలు ఉంటాయని దేశభక్తి స్ఫూర్తి తో అందరూ భాగస్వా మ్యులు కావాలని, విజయవంతం చేయాలని అన్నారు

## బాధిత కుటుంబానికి రూ. 55వేల ఆర్థిక సాయం



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 08 (మనం న్యూస్) : పట్టణంలోని22వ. వార్డుకు చెందిన ఫొటో గ్రాఫర్ కీర్తిశేషులు కొమ్ము శ్రీను కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సహకారంతో రూ. 55వేల ఆర్థిక సాయాన్ని నియోజకవర్గ సమన్వయ కర్త ప్రమోద్ కుమార్ రెడ్డి మంగళవారం అందజేశారు. వనపర్తి పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పలుస రమేష్ మాట్లాడుతూ మంత్రి నిరంజన్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ బడుగు, బలహీన వర్గాలను ఆదుకునేందుకు ఎళ్లవేళలా సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ఎన్నికల సమన్వయకర్త అరుణ్ ప్రకాష్, 22వ. వార్డు కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంధం పరంజ్యోతి, సూర్యవంశం గిరి, సబ్బిరెడ్డి, యుగందర్ రెడ్డి, పట్టణ ఫొటో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు సూగూరు రాము, టిఆర్ఎస్ నాయకులు మెకానిక్ శ్రీను, విక్రమ్, యూత్ నాయకులు మంద రాము, జి.వి. ప్రశాంత్, మోహన్, నాగరాజు, ఫొటో వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ చిత్రపటానికి పాలాభిషేకం



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 08 (మనం న్యూస్) : ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ ఉద్యోగంతోపాటు వారి ఉద్యోగ భద్రత, పెన్షన్లు, ప్రమోషన్లకు ఆమోదం తెలపడంతో గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ చిత్ర పటానికి పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కల్పన మాట్లాడుతూ... ఆర్టీసీ డిపోకు నేషన్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షునిగా 12 ఏళ్లపాటు కార్మికులకు అండగా నిలబడ్డ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు బి. కృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను గుర్తించిన గవర్నర్ భవిష్యత్తులో కార్మికులకు ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వ అధికారులను ఒప్పించి బిల్లుకు ఆమోదం తెలపడం అభినందనీయమన్నారు. ఆర్టీసీ కార్మికుల తరపున అనేక ఉద్యమాలు చేసి విజయం సాధించినందుకు బిజెపి నాయకులు స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు సీతారాములు, బండారు కుమారస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, సుమిత్రమ్మ, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బచ్చు రాము, పట్టణ అధ్యక్షులు రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి రాధమ్మ, జిల్లా కార్యదర్శి పద్మమ్మ, లక్ష్మి, మహిళా మోర్చా పట్టణ నాయకులు అనుజ్ఞ రెడ్డి, కో-కన్వీనర్ ప్రవీణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాము రాయన్న సాగర్, ఐటి సెల్ కన్వీనర్ విజయ్, శక్తి కేంద్రం ఇన్‌ఛార్జి మహేష్, బిజెవైఎం నాయకులు రఘు తదితరులు పాల్గొన్నారు.

## కొండా రతన్ రెడ్డికి మంత్రి ఘన సన్మానం



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 08, (మనం న్యూస్) : ఫ్రాన్స్ దేశంలో మాస్టర్ డిగ్రీ రెండేళ్ల కోర్సు పూర్తి చేసుకొని తిరిగి ఇండియాకు వచ్చిన వనపర్తి పాతకోటకు చెందిన కీర్తిశేషులు జయరెడ్డి మనవడు కె యుగంధర్ రెడ్డి కె రజిత రెడ్డిల కుమారుడు రతన్ రెడ్డిని శాలువాతో మంత్రి నిరంజన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. ఫ్రాన్స్ దేశంలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు చాలా అరుదుగా వెళ్తుంటారని, ఇందులో మన జిల్లా వాసి రతన్ రెడ్డికి అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి ఉన్నత విద్యను అభ్యసించి దేశం గర్వపడే స్థితికి చేర్చాలని పిలుపునిచ్చారు. ఫ్రాన్స్ దేశంలోనే రతన్ రెడ్డికి 40లక్షల వార్షిక ప్యాకేజీతో విన్సీ ఎయిర్ పోర్టులో పని చేసేందుకు అవకాశం లభించిందని రతన్ రెడ్డి తల్లిదండ్రులు తెలిపారు. కార్యక్రమంలో కె. విజయ్ కుమార్ రెడ్డి, కె. సూర్యరెడ్డి, కె. జయంత్ రెడ్డి, జెసి రెడ్డి, కె శంకురెడ్డి, కె, మల్లిరెడ్డిలు పాల్గొన్నారు.

## సైన్స్ ఉపాధ్యాయునికి ఇస్రో ప్రశంసా పత్రం

- జిల్లా విద్యాధికారి గోవింద రాజు

నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 08 (మనం న్యూస్) : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ నుండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు కె. సురేష్ బాబుకు పంపిన ప్రశంసా పత్రాన్ని జిల్లా విద్యాధికారి గోవిందరాజు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ.. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) శ్రీహరికోట వారు గత నెల 19 నుండి 23 వరకు అంతరిక్ష పరిశోధనపై ఉపగ్రహాల తయారీ, రాకెట్లు ఉపయోగించే విధానం, వాటి అనువర్తనాల గురించి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. శిక్షణలో జిల్లా నుండి సైన్స్ ఉపాధ్యాయుడు కె. సురేష్ బాబు పాల్గొని విజయవంతంగా పూర్తి చేసినందుకు ఇస్రో సంస్థ ప్రశంసా పత్రం పంపడం పట్ల అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ నాగరాజు, స్ట్రాంగ్ టీచ్ వెంకటేశ్వర్లు శెట్టి, ఉపాధ్యాయులు మురళీ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ విశ్వాసమే ఆయుధం

- రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి





వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 08 (మనం న్యూస్) : ప్రతి మనిషి పట్టుదలతో పని చేయాలని, పరీక్షలకు తట్టుకొని జీవితంలో నిలబడాలని, మన ఆత్మ విశ్వాసమే మనకు ఆయుధమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా ఎలక్ట్రీషియన్, ప్లంబ్లింగ్ కార్మికులు మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో అందరూ కలిసి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, బిఆర్ఎస్ పార్టీలోకి అందరినీ ఆహ్వానిస్తున్నానని తెలిపారు. నా గెలుపు మీ గెలుపే అని, వనపర్తి నియోజకవర్గానికి ఏమి తేవాలని, ఎలా అభివృద్ధి చేయాలన్నదే నా లక్ష్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల, పట్టణాల రూపురేఖలు మారాయని, ఒక్క సారి మార్పు మొదలయ్యాక దాన్ని ఎవ్వరూ ఆపలేరన్నారు. 9ఏళ్లల్లో తెలంగాణ దేశంలో నెంబర్-1గా నిలిచిందన్నారు. పంటల సాగు, కరెంట్ వినియోగం, ధాన్యం ఉత్పత్తి, ఐటి, పరిశ్రమలు వంటి అన్నీ రంగాల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉందన్నారు. అటవీ ప్రాంతం 7.7 శాతం పెరిగిందని, ప్రపంచమంతా వాతావరణ సమతుల్యత మీద గగ్గోలు పెడుతున్నాయని అన్నారు. ఇంజనీరింగ్, మెడికల్, మత్స్య, వ్యవసాయ కళాశాలల ఏర్పాటుతో వనపర్తి భవిష్యత్ సమూలంగా మారబోతుందన్నారు. ఎలక్ట్రీషియన్, ప్లంబ్లింగ్ కార్మికుల భవన నిర్మాణానికి స్థలం కేటాయించి భవనం నిర్మిస్తామన్నారు. సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య సాగర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో 350 మంది చేరారు. కార్యక్రమంలో జెడ్పీ ఛైర్మన్ ఆర్. లోక్‌నాథ్ రెడ్డి, బిఆర్ఎస్ క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ పురుషోత్తంరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త వంగూరు ప్రమోద్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా కోరల నుండి వనపర్తిని కాపాడుకుందాం

- భారీ ఎత్తున జన చైతన్య బైక్ ర్యాలీ
- కాంగ్రెస్ నేత, ఎంపిపి తూడి మేఘారెడ్డి



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 08, (మనం న్యూస్) : వనపర్తి నియోజకవర్గాన్ని కబ్జా కోరల నుండి కాపాడుకుందామని కాంగ్రెస్ నేత, పెద్దమందడి ఎంపిపి తూడి మేఘారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఏఐసిసి కార్యాలయం ఢిల్లీ కేంద్ర కమిటీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మేఘారెడ్డి సోమవారం వనపర్తికి వస్తున్న సందర్భంగా... కార్యకర్తలు, అభిమానులు, నాయకులు జన చైతన్య యాత్ర బైక్ ర్యాలీని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ ర్యాలీ ఖిల్లాఘణపురం మండలం సోలిపూర్ మీదుగా బలిజపల్లి, గోపాల్‌పేట, వనపర్తి నుండి పెబ్బేరుకు చేరుకుంది. ఖిల్లాఘణపురం మండల కేంద్రంలో తెలుగు తల్లి విగ్రహానికి మేఘారెడ్డి పూలమాలలు వేసి ర్యాలీని ప్రారంభించారు. మాజీ జెడ్పీటిసి సభ్యులు రమేష్ గౌడ్ మేఘారెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం బుద్దారం మీదుగా గోపాల్‌పేట చేరుకొని మహాత్మాగాంధీ, అంబేద్కర్, రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ హయాంలో వనపర్తి నియోజకవర్గం నలిగిపోతుందని, వనపర్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. స్థానిక నాయకులు కొంతరూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ భూ కబ్జాలు చేస్తున్నారని, కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజల్లోకి వస్తున్నాని చెప్పారు. ప్రజల్లో తమ ఉనికిని కోల్పోతున్నామని గ్రహించిన నాయకులు గ్రామాల్లో ప్రజా ప్రతినిధులపై పరోక్షంగా దాడులు చేస్తున్నారని జెడ్పీ ఛైర్మన్ మొదలుకొని వార్డు మెంబర్ వరకు అందరిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. స్థానికేతరుడు తప్పు చేస్తే రాష్ట్ర పొలిమేర వరకు తరిమికొట్టాలని, స్థానికుడే తప్పు చేస్తే వేయి అడుగుల లోతులో పూడ్చి పెట్టాలని సిఎం కేసీఆరే చెప్పార న్న విషయాన్ని గుర్తు చేశారు. రోడ్ల విస్తరణలో దుకాణాలు కోల్పోయిన వారందరికీ ముందు వచ్చే కాలంలో తప్పని సరిగా న్యాయం చేకూరుస్తామని, ఇష్టానుసారంగా చేపట్టిన రోడ్ల విస్తరణను అభివృద్ధి పేరుతో నిరుపేదల కడుపులు కొట్టారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా రాజీవ్ చౌరస్తాలో తెలంగాణ ఉద్యమకారుడు సతీష్‌తోపాటు కౌన్సిలర్ బ్రహ్మం, వెంకటేష్‌లకు పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, ఘణపూర్ మాజీ జెడ్పీటిసి రమేష్ గౌడ్, వనపర్తి కౌన్సిలర్లు బ్రహ్మంచారి, రాధాకృష్ణ, వెంకటేష్, పెద్దమందడి సింగిల్ విండో అధ్యక్షులు సత్యారెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సిఐగా రవిపాల్

- జిల్లా ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి బాధ్యతల స్వీకరణ



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 08 (మనం న్యూస్) : రాష్ట్రంలో సాధారణ బదిలీల్లో భాగంగా వనపర్తి సెంట్రల్ క్రైమ్ స్టేషన్(సి.సి.ఎస్) సి.ఐగా పని చేస్తున్న శ్రీనివాసచారి బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో హైదరాబాద్ నుండి వనపర్తికి సిసిఎస్ సిఐగా రవిపాల్ బదిలీపై వచ్చారు. జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సిసిఎస్ సిఐగా రవిపాల్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. గతంలో హైదరాబాద్, బేగంపేట్, చత్రినక, సిసిఎస్‌గా విధులు నిర్వర్తించి ఇటీవలే సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొంది వనపర్తి జిల్లా సిసిఎస్ సి.ఐగా బాధ్యతలు స్వీకరించండం అభినందనీయమన్నారు. ప్రజల ఫిర్యాదుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ సమస్య పరిష్కరించేలా హామీ ఇస్తూ బాధితులకు ధైర్యాన్ని కల్పిస్తూ విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎటువంటి పెండెన్సీ లేకుండా చూడాలని, త్వరితగతిన దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పూర్తి చేయాలని సూచించారు.

## రాక్షసుల పాలనను తరిమికొట్టాలి

- కొనసాగుతున్న హాత్ సే హాత్ జోడో పాదయాత్ర
- మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 08 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న రాక్షసల పానను తరిమికొట్టాలని మాజీ మంత్రి, ఏఐసిసి కార్యదర్శి, రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ ఛైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని 6వ, 7వ. 21వ. వార్డుల్లో ఆయన మంగళవారం హాత్ సే హాత్ జోడో పాదయాత్రను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి చిన్నారెడ్డి, పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చిన్నారెడ్డి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కె రాములు కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రలో రాక్షసుల పాలన కొనసాగుతుందని, దళిత, గిరిజనుల కుటుంబాలకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు, దళితున్ని సిఎం చేస్తానని చెప్పి ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డపై రూ. 1.52లక్షల అప్పు మోపిందని, కరెంట్, బస్సు, రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచి ప్రభుత్వం ప్రజలను దోచుకుంటుందని, అమరవీరుల కుటుంబాలకు సహాయం అందని ద్రాక్షగా మిగిలిపోయిందని తెలిపారు. టిఆర్ఎస్‌ను నమ్మి మోసపొవద్దని, న్యాయం జరగాలంటే మీ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుకు వేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర నాయకులు కమ్మర్‌మియా, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు నదిమల్ల యాదయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరి రాములు, మాజీ కౌన్సిలర్ కృష్ణబాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బాబా, మీడియా కో-ఆర్డినేటర్ డి. వెంకటేష్, ఓబిసి పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు, పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరసింహ, గోపాల్‌పేట ప్రధాన కార్యదర్శి జిల్లెల ప్రవీణ్ కుమార్ రెడ్డి, భాస్కర్, సీనియర్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, విజయ్, గంధం లక్ష్మయ్య, గంధం చిట్టెమ్మ, అబ్దుల్లా, వెంకటేష్, ఆసీఫ్ మియా, కూరటి నరేష్, రాంబాబు, జె లీలావతి, ముని, రాములు, రమేష్, కుమార్, విజయ భాస్కర్, నిరంజన్, బాలు, నరసింహ, నవీణ్, రవి రాఘవేందర్, శివ, నాగరాజు, పల రవి, రాకేష్, వంగూరు బాలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పరిస్థితి దయ్యాలు వేదాలు వల్లించినట్లే

- బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 08 (మనం న్యూస్) : కాంగ్రెస్ నాయకుల పరిస్థితి దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని బిఆర్ఎస్‌జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సబ్‌కాంట్రాక్టర్లను నిలువునా ముంచెత్తిన, కాంట్రాక్టర్, నయాపైసా పెట్టుబడి లేకుండా రియల్ ఎస్టేట్ దందాలు చేసి పెట్టుబడి పెట్టిన వాళ్లని ఇంటి చుట్టూ తిప్పించుకుంటూ ముప్పుతిప్పలు పెడుతున్న వాళ్లు, కార్యకర్తల బతుకులు బాగు చేయని నాయకులతో జతకూడి నీతి వాక్యాలు వల్లిస్తూ తిరగడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. సబ్ కాంట్రాక్టర్లను, రియల్ ఎస్టేట్ పెట్టుబడిదారులను ముంచినట్లు ప్రజలను మభ్యపెట్టడం అంత తేలిక కాదన్నారు. మసకబారిన గతానికి కాంతులీడుతున్న ప్రస్తుతానికి ఉన్న బేధం ఏమిటో ప్రజలు స్పష్టంగానే గమనిస్తున్నారని తెలిపారు. దూర దృష్టితో ప్రజల మేలు కోసం అభివృద్ధి పనుల సాధనలో మంత్రి, ఎమ్మెల్యే సింగిరెడ్డి నిరంజన్ రెడ్డితో పోటీ పడలేని వారు అధికారం కోసం తాపత్రయపడడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తమ బతుకులు జీవన ప్రమాణాలు ఆరోగ్యకరమైన స్థితిలో బాగు చేయడానికి నిష్ణాతుడైన వైద్యుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఉండగా... ప్రజలు మిడిమిడి పరిజ్ఞానం గల నాటువైద్యులను ఆశ్రయించే స్థితిలో లేరనే విషయాన్ని గుర్తెరిగి మాట్లాడితే బాగుంటుందని సూచించారు.

## పంద్రాగష్టు వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ కె సీతారామా రావు



నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 08; (మనం న్యూస్) : జిల్లా ప్రజలందరిలో దేశభక్తి భావాలు రేకెత్తించేలా పంద్రాగష్టు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అదనపు కలెక్టర్(రెవెన్యూ) కె సీతారామా రావు జిల్లా అధికారులను ఆదేశించారు. ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలపై సంబంధిత జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ మంగళవారం సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్ మైదానంలో 77వ. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే వేడుకల్లో దేశభక్తి ఉట్టిపడేలా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డిఇఓను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిభింబించేలా వ్యవసాయం, డిఆర్‌డిఏ, వైద్యం, అటవీ, ఐసిడిఎస్, ఎస్సీ కార్పొరేషన్, హార్టికల్చర్ తదితర అన్నీ సంక్షేమ శాఖల అభివృద్ధిపై ఏర్పాట్లు చేసేలా శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా ఆకట్టుకునేలా ఉండాలని సూచించారు. జిల్లా అభివృద్ధిపై ముఖ్య అతిథి సందేశ బుక్‌లెట్‌ను సిద్ధం చేసి నేడు సాయంత్రంలోగా అందజేయాలని సిపిఓను ఆదేశించారు. ముఖ్య అతిథులకు, జిల్లా ప్రజాప్రతినిధులకు, అధికారులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆర్డీఓకు సూచించారు. ఉత్తమ సేవల ప్రశంసా పత్రాల జారీకి ఒక్కో శాఖ నుండి ఒక్కరికి మాత్రమే జాబితాను తయారు చేసి పంపాలని అధికారులను ఆదేశించారు. మైక్ సౌండ్ ఏర్పాట్లను పర్యవేక్షించాలని డిఆర్వోను ఆదేశించారు. వేడుకలకు హాజరైన అతిథులకు, విద్యార్థులకు స్నాక్స్, వాటర్ బాటిల్స్ అందజేయాలని సివిల్ సప్లై శాఖకు సూచించారు. సమావేశంలో కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసులు, ఏఆర్‌డిఎస్‌డి నరసింహ చారి, ఆర్డీఓ వెంకటరెడ్డి, సి-సెక్షన్ తహసీల్దార్ జాకీర్ అలీ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మిరుదొడ్డిలో 108 అంబులెన్స్ సదుపాయం కల్పించాలి

- ఎంపిటిసి - 1 సుతారి నర్సింలు

మిరుదొడ్డి, ఆగస్టు 08, మనం న్యూస్ఫ మిరుదొడ్డి మండల కేంద్రంలో 108 అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని ఎంపిటిసి - 1 సుతారి నర్సింలు అన్నారు. మంగళవారం మిరుదొడ్డి విలేకర్లతో ఆయన మాట్లాడుతూ మిరుదొడ్డి నుండి సుమారు 15 కి.మీ.ల దూరంలో అంబులెన్స్ ఉండడంతో అత్యవసర సమయంలో మిరుదొడ్డి గ్రామంతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇట్టి విషయంపై ఎన్నిసార్లు మంత్రులకు, ఎమ్మెల్యేలకు, అధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా మిరుదొడ్డి మండల కేంద్రంలో 108 అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. మండల ప్రజల దృష్ట్యా తప్పకుండా 108 వాహనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ‘గృహలక్ష్మి’ 10లోగా దరఖాస్తు చేసుకోవాలి

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 08 (మనం న్యూస్) : గృహలక్ష్మి పథకం కింద ఇళ్లు నిర్మించుకోడానికి ఈ నెల 10లోగా దరఖాస్తులు చేసుకొని ఎంపిడిఓ కార్యాలయంలో లేదా మున్సిపల్ కార్యాలయంలో లేదా కలెక్టరేట్‌లో ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెల్లరేషన్ కార్డులు ఉన్న పేద గృహిణులు, ఒంటరి మహిళలు సొంత ఇళ్లు నిర్మించుకునేందుకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఇళ్లు లేని పేదలకు ప్రభుత్వం రూ. 3లక్షల ఆర్థిక సాయంను సబ్సిడీపై అందజేస్తుందన్నారు. నియోజకవర్గం నుండి 3వేల మంది లబ్ధిదారులను ఎంపిక చేసి లబ్ధి చేకూరుస్తుందన్నారు. మూడు లక్షలను మూడు విడతల్లో మంజూరు చేస్తుందన్నారు. అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల పేద మహిళలు తగిన ఆధారాలతో దరఖాస్తు రాసి ఇవ్వొచ్చని తెలిపారు. 10లోపు వచ్చిన దరఖాస్తులను వెంటనే స్క్రూటీని చేసేలా ఎంపిడిఓలకు, మున్సిపల్ కమిషనర్లకు తగు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు.



### బాబర్‌ను ప్రేమిస్తున్నా.. అతడిని పెళ్లి చేసుకోవాలని ఉంది..

## పాక్ మాజీ క్రికెటర్ వ్యాఖ్యలు వైరల్

పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజాం లంక ప్రీమియర్ లీగ్‌లో అదరగొడుతున్నాడు. గత మ్యాచ్‌లో సెంచరీతో అతను కొలంబో స్ట్రయికర్స్‌ను గెలిపించాడు. అద్భుతంగా ఆడుతున్న ఆజాంపై పీసీబీ మాజీ అధ్యక్షుడు రమీజ్ రజా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. కామెంటరీ బాక్స్‌లో ఉన్న అతను బాబర్ గురించి ఏం అన్నాడంటే..? బాబర్ను ప్రేమిస్తున్నా, అతడిని పెళ్లి చేసకోవాలని ఉంది అని రజా అన్నాడు. దాంతో, అతడి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. బాబర్ అజాం ఈమధ్యే అరుదైన ఫీట్ సాధించాడు. లంక ప్రీమియర్ లీగ్‌లో తొలి సెంచరీ కొట్టిన అతను టీ20ల్లో పదో సెంచరీ ఖాతాలో వేసుకున్నాడు. దాంతో, పొట్టి క్రికెట్‌లో 10కి పైగా సెంచరీలు బాదిన వెస్టిండీస్ దిగ్గజం క్రిస్ గేల్ రికార్డు సమం చేశాడు. అయితే.. ఈ ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీల రికార్డు మాత్రం గేల్ పేరిటే ఉంది. పొట్టి ఫార్మాట్‌లో బాబర్‌కు గొప్ప రికార్డు ఉంది. ఈ స్టార్ ఆటగాడు 52 ఇన్నింగ్స్‌లోనే 2వేల పరుగులు కొట్టాడు. అంతేకాదు ఒక వరల్డ్ కప్‌లో నాలుగు హాఫ్ సెంచరీలు, 303 పరుగులతో మరో రికార్డు నెలకొల్పాడు. నిరుడు బాబర్ సారథ్యంలోని పాక్ ఫైనల్ చేరింది. అయితే.. ఇంగ్లండ్ జట్టు చేతిలో అనూహ్యంగా 5 వికెట్ల తేడాతో ఓడిపోయింది.

### ఆస్ట్రేలియా క్రికెట్ జట్టులో ఇండియన్ కారు డ్రైవర్ కొడుకు..

## వరల్డ్ కప్ కోసం కంగారూల మాస్టర్ ప్లాన్!



భారత్ వేదికగా జరిగే ప్రతిష్ఠాత్మక వన్డే ప్రపంచకప్ కోసం ఆస్ట్రేలియా అస్త్రశస్త్రాలతో సిద్ధమవుతున్నది. ఇప్పటికే రికార్డు స్థాయిలో ఐదుసార్లు ప్రపంచకప్ ట్రోఫీని ముద్దాడిన కంగారూలు.. ఆరోసారి అందుకోవాలని చూస్తున్నది. భారత్ పిచ్లను దృష్టిలో పెట్టుకుంటూ పక్కా ప్రణాళికతో బరిలోకి దిగుతున్నది. స్టార్ ఆల్‌రౌండర్ మార్కస్ స్టొయినిస్, స్పెషలిస్టు బ్యాటర్ మార్నస్ లబుషేన్ లాంటి వాళ్లను పక్కకు పెడుతూ యువ స్పిన్నర్ తన్వీర్ సంఘాను జట్టుకు ఎంపిక చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. అక్టోబర్‌లో మొదలయ్యే వన్డే ప్రపంచకప్ టోర్నీ కోసం ఆసీస్ అన్ని రకాలుగా అస్త్రశస్త్రాలను తయారుచేసుకుంటున్నది. తన్వీర్ సంఘా విషయానికొస్తే.. ఆస్ట్రేలియాలో పుట్టి పెరిగిన భారత సంతతి క్రికెటర్. 1990 దశకంలో తన్వీర్ తండ్రి.. భారత్‌లోని పంజాబ్ నుంచి ఆస్ట్రేలియాకు ట్రక్ డ్రైవర్‌గా వలస వెళ్లాడు. తన్వీర్ తల్లి ఒక కంపెనీలో అకౌంటెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నది. 2020లో బిగ్‌బాష్ లీగ్‌లో సిడ్నీ థండర్ తరఫున తన్వీర్ అరంగేట్రం చేశాడు. తన్వీర్ ప్రదర్శనను పరిగణనలోకి తీసుకున్న సెలెక్టర్లు న్యూజిలాండ్‌తో ఐదు మ్యాచ్ల టీ20 సిరీసుకు ఎంపిక చేయడంతో 19 ఏండ్ల వయసులో జాతీయ జట్టులోకి వచ్చాడు. ఇలా గురిందర్ సంధు, స్టూవర్ట్ క్లార్క్, బ్రాన్స్బీ కూపర్ తర్వాత ఆసీస్‌కు ఆడిన నాలుగో భారత సంతతి క్రికెటర్‌గా తన్వీర్ నిలిచాడు. అరంగేట్రం బిగ్బాష్ సీజన్‌లో సిడ్నీ తరఫున 14 మ్యాచ్లో సంఘా 21 వికెట్లు ఖాతాలో వేసుకుని ఆకట్టుకున్నాడు. కెరీర్ తొలి నాళ్లలో ఫాస్ట్‌బౌలర్‌గా వ్యవహరించిన తన్వీర్ ఆ తర్వాత స్పిన్నర్గా మారాడు. 2020లో జరిగిన అండర్-19 ప్రపంచకప్లోనూ సంఘా తన స్పిన్ మాయాజాలంతో జట్టులో కీలకంగా వ్యవహరించాడు. రానున్న ప్రపంచకప్లోనూ సంఘా రాణిస్తే.. ఆసీస్ స్పిన్ కష్టాలు తీరినట్లే.



### దంచి కొట్టిన పావెల్, బ్రాండన్ కింగ్..

## టీమిండియా లక్ష్యం ఎంతంటే..?

సిరీస్ డిసైడర్ అయిన మూడో టీ20లో వెస్టిండీస్ బ్యాటర్లు దంచారు. దాంతో, ఆ జట్టు 5 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. ఓపెనర్ బ్రాండన్ కింగ్(42), చివర్లో కెప్టెన్ రొవమన్ పావెల్(40 నాటౌట్). ధాటిగా ఆడారు. కైల్ మేయర్స్(25) తక్కువకే ఔటయ్యాడు. రెండో టీ20లో దంచి కొట్టిన నికోలస్ పూరన్(20)ను కుల్దీప్ వెనక్కి పంపాడు. అతను ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు తీయడడతో విండీస్ స్కోర్ వేగం తగ్గింది. షిమ్రాన్ హెట్మైర్(9)తో కలిసి పావెల్ ధాటిగా ఆడాడు. ముకేశ్ కుమార్ వేసిన ఆఖరి ఓవర్లో 11 రన్స్ వచ్చాయి. దాంతో, ఆతిథ్య జట్టు 159 పరుగులు చేసింది. చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ 3 వికెట్లతో రాణించాడు. ముకేశ్కుమార్, అక్షర్ పటేల్కు ఒక వికెట్ దక్కింది.ఐదు టీ20 సిరీస్లో రెండింటిలో నెగ్గిన కరీబియన్ జట్టు 2-0లో ఆధిక్యంలో ఉంది. సిరీస్ డిసైడర్ అయిన ఈ మ్యాచ్లో యశస్వీ జైస్వాల్ టీమిండయా తరఫున టీ20ల్లో అరంగేట్రం చేశాడు. శుభ్మన్ గిల్‌తో కలిసి అతను ఇన్నింగ్స్ ఆరంభించనున్నాడు. వీళ్లిద్దరితో పాటు సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, సంజూ శాంసన్ చెలరేడంపై భారత విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి.





మనం సినిమా manamcinema

## వండర్ ఉమెన్ నటితో అలియా నాటు నాటు స్టెప్పులు..!

వారసత్వం అనే ట్యాగ్‌ను మెడలేసుకొని వచ్చినా.. తన నటన, అభినయంతో సొంత గుర్తింపుని తెచ్చుకుంది బాలీవుడ్ బ్యూటీ అలియా భట్. ఓ వైపు గ్లామర్ పాత్రల్లో నటిస్తూనే.. మరో వైపు నటన ప్రాధాన్యమున్న పాత్రలతో మెప్పిస్తూ హిందీ నాట టాప్ హీరోయిన్‌లో ఒకరిగా దూసుకుపోతుంది. ఇక గతేడాది ఆర్ఆర్ఆర్‌తో టాలీవుడ్లోకి అడుగుపెట్టి తొలి సినిమాతోనే తిరుగులేని గుర్తింపు తెచ్చుకుంది. తారక్, చరణ్‌లతో పోటీ పడి మరీ నటించింది. మూడు గంటల సినిమాలో కనిపించేది పది, పదిహేను నిమిషాలే. కానీ సీత పాత్రతో ప్రేక్షకుల్లో బాగానే ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. పైగా హిందీలో ఆర్ఆర్ఆర్ సినిమాను భారీ స్థాయిలోనే ప్రమోట్ చేసింది. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ ఓ హాలీవుడ్‌తో నాటు నాటు స్టెప్పులేయించిన వీడియో ఒకటి నెట్టింట సంచలనం అవుతుంది. ప్రస్తుతం అలియాభట్ నటించిన హాలీవుడ్ మూవీ హార్ట్ ఆఫ్ స్టోన్ మరో మూడు రోజుల్లో నెట్‌ఫ్లిక్స్ స్ట్రీమింగ్ కానుంది. ఈ క్రమంలో అలియా చిత్రయూనిట్‌తో కలిసి ప్రమోషన్లు చేస్తుంది. ప్రమోషన్లో భాగంగా ఈ సినిమా మరో హీరోయిన్ గల్ గాడోట్‌కు తెలుగు నేర్పిస్తూ అలరించింది. అంతేకాకుండా ఆస్కార్ గెలిచిన నాటు నాటు పాటకు గల్ గాడోట్‌తో స్టెప్పులేయించింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతుంది.

### సూపర్‌స్టార్ బర్త్‌డే స్పెషల్..

## మాతో జాయిన్ అవ్వండి

టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్ బాబు అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రోజు రానే వచ్చింది. మహేశ్ బాబు పుట్టినరోజు జరుపు కోనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అభిమానులు సెలబ్రేషన్స్‌కు ప్లాన్ చేస్తున్నారు. సూపర్ స్టార్ మహేశ్ బాబు నటిస్తోన్న తాజా చిత్రం గుంటూరు కారం. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నాడు. హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌లో తెరకెక్కుతుంది. సూపర్ స్టార్ బర్త్ డే సందర్భంగా మిడ్‌నైట్ 12:06 గంటలకు (12:06 ఎఎమ్) సూపర్ స్టార్ బర్త్ డే చేస్తున్నాం. మాతో జాయిన్ అవ్వండి.. అంటూ గుంటూరు కారం హ్యాష్ ట్యాగ్‌ను జోడించింది హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్. ఎస్ఎస్ఎంబీ 28 ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది.







## కొత్త డేట్‌కి రిలీజ్ కానున్న జైలర్

సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం జైలర్. తమన్నా భాటియా లేడీ లీడ్ రోల్‌లో నటిస్తుంది. ఈ చిత్రం ఆగస్ట్ 10, 2023 న వరల్ వైడ్‌గా థియేటర్ల లో గ్రాండ్ రిలీజ్‌కి రెడీ అయిపోయింది. ధ్యాన్ శ్రీనివాసన్ మరియు దివ్య పిళ్లై ప్రధాన పాత్రల్లో సక్కీర్ మదతిల్ దర్శకత్వం వహించిన జైలర్ అనే మలయాళ చిత్రం ఆగస్ట్ 18, 2023కి వాయిదా పడింది. తాజాగా వాయిదా పడిన విషయాన్ని మేకర్స్ వెల్లడించారు. రజనీకాంత్ జైలర్ విడుదలతో ఎలాంటి గొడవ జరగకుండా ఉండేందుకు ఈ మార్పు వ్యూహాత్మకంగా జరిగింది. మలయాళ చిత్రం జైలర్ దర్శకుడు తమ సినిమా పేరును కనీసం మలయాళ వెర్షన్ కోసం అయినా మార్చాలని తమిళ జైలర్ నిర్మాతలను ఒప్పించే ప్రయత్నాలు చేయడం జరిగింది. అయితే ఎంత ప్రయత్నం చేసినా, అలా జరగలేదు. పర్యవసానంగా, మలయాళ జైలర్ దర్శకుడు తరువాతి వారానికి తన చిత్రం విడుదలను వాయిదా వేయాలని నిర్ణయించుకున్నాడు. రజనీ యొక్క జైలర్‌పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.




Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.